వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 28, ఫిబ్రవరి, 2023 16 పేజీలు

## ఏసిబికి చిక్కిన మరో అవినీతి చేప



ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:
స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ సర్వేయర్‌గా పనిచేస్తున్న బొచ్చు మహేందర్ 10,000 రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్‌డెండ్‌గా పట్టుబడిన సంఘటన సోమవారం జరిగింది. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం ఏటూరునాగారంకు చెందిన రైతు ఎర్రబెల్లి మనోహర్ రావు కు చెందిన రాంనగర్ కోయగూడా ఎల్లాపూర్ శివారులో సుమారు 30 ఎకరాల భూమిలో తన కుమార్తెకు ఐదున్నర ఎకరాలు ఇవ్వడం కొరకు ఇట్టి భూమిని సర్వే చేయాలని పలుమార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి

16లో..

# అశ్రునయనాల నడుమ అంతిమ వీడ్కోలు

శోకసంద్రమైన గిర్నితండా

స్వగ్రామంలో డాక్టర్ ప్రీతి అంత్యక్రియలు పూర్తి

గుండెలవిసేలా రోధించిన ప్రీతి తల్లిదండ్రులు

మా కూతురిది ముమ్మాటికీ హత్యే : తండ్రి నరేందర్



కొడకండ్ల ,ప్రభాతవార్త :
అశ్రునయనాల నడుమ మెడికో విద్యార్థి ప్రీతి అంత్యక్రియలు ముగిశాయి. ప్రీతి స్వగ్రామమైన జనగామ జిల్లా గిర్నితండాలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. వైద్యురాలిగా వచ్చి తమ గ్రామానికి సేవ చేస్తుందనుకున్న ప్రీతిని ఇలాంటి స్థితిలో చూస్తామని కలలో కూడా అనుకోలేదని గుండెలవిసేలా రోధించారు. ప్రీతి ఇంటి నుండి వారి వ్యవసాయ క్షేత్రం వరకూ సాగిన అంతిమయాత్రకు స్థానిక నేతలు, విద్యార్థులు, గ్రామస్తులు భారీగా తరలివచ్చి కడసారి వీడ్కోలు పలికారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ పాడెను మోశారు.



8 లో..

## సైఫ్ అయినా... సంజయ్ అయినా..
# ఏ ఒక్కడినీ వదలం



ప్రీతి ఘటనలో దోషులను శిక్షించి తీరుతాం

డాక్టర్ ప్రీతి ఘటన దురదృష్టకరం

యాభై ఏళ్లు అధికారం ఇస్తే గుడ్డి గుర్రం పండ్లు తోమారా

ఒక్క ఛాన్స్ అంటూ అడుక్కుంటున్న కాంగ్రెస్‌ను నమ్మవద్దు

బీజేపీకి హిందూ.. ముస్లీం తప్ప మరొకటి తెలియదు

150 కోట్లతో స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధి పనులు చేపట్టాం

రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:
ప్రీతీకి అన్యాయం చేసిన వాడు ఎవ్వడైనా సరే వదిలే ప్రసక్తే లేదని వాడు సైఫ్ అయినా సంజయ్ అయినా చట్ట పరంగా శిక్ష పడేలా చేస్తామని రాష్ట ఐటి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ అన్నారు. కాలేజీలో జరిగిన గొడవల్లో ర్యాగింగ్‌కు గురై ఆత్మహత్యకు పాల్పడిన డాక్టర్ ప్రీతి ఘటన దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సోడశపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన రైతు కృతజ్ఞత సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రీతి కుటుంబానికి ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ విషయాన్ని కూడా కొందరు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది సరైంది కాదన్నారు.



వివరాలు 2 లో..

# అరాచక పాలనకు చరమగీతం

దందాల ధర్మారెడ్డికి తగిన గుణపాఠం

పోరాటాల గడ్డ పరకాల!

రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడా?

హాత్ సే హాత్ జూడో యాత్రలో రేవంత్‌రెడ్డి



2వ పేజీలో

# సైఫ్ అయినా... సంజయ్ అయినా..



(మొదటి పేజీ తరువాయి..)

ప్రధాని మోడీ దేవుడంటున్న బండి సంజయ్ ఎవరికి దేవుడో కూడా చెప్పాలని ఐటి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ అన్నారు. ప్రధాని మోడీ ఎవరికి దేవుడు.. ఎందుకు దేవుడని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా అడ్డం పడుతున్న మోడీ దేవుడెలా అవుతారని అన్నారు. ఆదానికి దేవుడు కావొచ్చు కానీ.. తెలంగాణ ప్రజలకు దేవుడు కాదన్నారు. బీజేపీకి హిందూ.. ముస్లీం తప్ప మరొకటి తెల్వదని తెలిపారు. కిషన్‌రెడ్డికి మైండ్ మోకాళ్లలో ఉందో..? అరికాళ్లలో ఉందో అర్థం కాదని విమర్శించారు. బరాబర్ తమది కుటుంబ పాలనే అని మంత్రి కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నపుడు ఒక్క పని కూడా చేయని కాంగ్రెస్‌కు రేవంత్‌రెడ్డి ఒక్క చాన్స్ అడగడం అవివేకమన్నారు. హంతకుడే సంతాపం చెప్పినట్లు రేవంత్‌రెడ్డి మాటలున్నాయని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెచ్చగొట్టే మాటను ఎవ్వరూ నమ్మరని చెప్పారు. 50 ఏళ్లు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే గుడ్డి గుర్రం పండ్లు తోమారా అంటూ ఎద్దేవా చేశారు. స్టేషన్ ఘటన్‌పూర్‌లో ఎగిరేది మళ్లీ బీఆర్ఎస్ జెండానే అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో మరెక్కడ లేని అభివృద్ధి చేస్తూ అభివృద్ధికి పెట్టింది పేరుగా మన ప్రభుత్వం నిలుస్తుందని . సోమవారం మంత్రి కేటిఆర్ హైదరాబాద్ నుండి నేరుగా మధ్యాహ్నం 1.55 గంటలకు సోడాషపల్లిలోని రైతు వేదిక ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల పురపాలక శాఖ మంత్రి జిల్లా కలెదక్టర్ సిక్తా పట్నాయక్‌ద సీపీ రంగనాథ్ ఇతర ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఘన స్వాగతం పలికారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో 150 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అనంతరం



స్టేషన్‌ఘన్ పూర్ నియోజకవర్గ పరిధిలో ఎత్తైన ప్రాంతాలైన చిల్పూరు, ధర్మసాగర్, వేలేరు మండలాలకు సాగునీరు అందించేందుకు దేవాదుల పైప్‌లైన్ ద్వారా మూడు మిని ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేసి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నారు. ఈ మూడు మినీ ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం 104 కోట్లు ఖర్చు చేసి నిర్మించినుంది. మూడు లిఫ్ట్ పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మసాగర్ మండల కేంద్రం నుంచి వేలూరు మండలం కేంద్రం వరకు 25 కోట్లతో వేసిన డబుల్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం నారాయణగిరి నుంచి పీచురు వరకు పది కోట్లతో వేసే డబుల్ రోడ్డు పనులకు మంత్రి కేటిఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం సోడశపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన రైతు కృతజ్ఞత సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ... దేశంలో, రాష్ట్రంలో మునుపెన్నడు లేని విధంగా అనేక రకాల సంక్షేమ ఫలాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎన్నో సవలను అందిస్తున్న ఘనతన ముఖ్యమంత్రి కేసిఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. విద్య, వైద్యం, ప్రజా సంక్షేమం, వ్యవసాయం, కులవృత్తుల భలోపేతం, ఇలా చెప్పుకుంటు పోతే ప్రతి ప్రతి గడపగడపకు రాష్ట్ర ప్రభుత్వ ఫలాలు అందని ఇల్లు లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌దెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ భూతానకి డా.ప్రీతి బలి

### సిపిఎం ముక్కెర రామస్వామి

**మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 27:**
కాకతీయ మెడికల్ వైద్య విధ్యార్థిని ధరావతు ప్రీతి సైఫ్ అనే సీనియర్ విధ్యార్థి ర్యాగింగ్‌తో వేదించడం వలన పాయిజన్ తీసుకుని ఐదురోజులు మృత్యువుతో పోరాడి మరణంకు కారణం అయిన సైఫ్‌ను వెంటనే శిక్షంచాలని అన్నారు. ఈ సంధర్భంగా మరణించిన విధ్యార్థిని ఆత్మకు శాంతి చేకూర్చాలని సిఐటియు, ఐద్వా ఆద్వర్యంలో సోమవారం కరీమాబాద్ ఏరియాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రీతిది ఆత్మహత్య కాదని తనది హత్యే అని ఈ కారణంగా సైఫ్‌ను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. నింధితుడు కావాలనే వేధించినట్లు వాట్సాప్ చాట్‌ద్వారా తెలిసిందని విధ్యార్థిని కూడా తనను ఎందుకు వేధిస్తున్నావని మెస్సేజ్‌లో అదిగిందని తన తప్పుఉంటే పై అధికారులకు పిర్యాదు చేయమని సూచించినట్లు ప్రీతి మానసికంగా ఇబ్బంది పడి సక్సీనైల్ అనే ఇంజక్షన్ తీసుకున్నదని, ప్రీతి ఆత్మహత్యా యత్నానికి సైఫ్ వేధింపులే కారణమని ప్రాధమిక విచారణలో తేలిందని పోలీసులే నిర్థారణ చేశారని అన్నారు. కాకతీయ కళాశాలపై సిబిఐతో ప్రత్యేక దర్యాప్తు చేసి కళాశాల హెచవోడి, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు గున్నాల ప్రబాకర్, మూడెడ్ల ఉపేందర్, ఐద్వా సభ్యులు మద్దూరి విజయ, ఉడుత స్వప్న, ఎండి జుబేదా, రమ్య, లావణ్య, రేణుక, మహబూబ్, యాకూభ్ పాషా, సదానందం, బిక్షపతి, మురళి ఇస్మాయేల్ తదితరులు పాల్గొన్నారు.



## అరాచక పాలనకు చరమగీతం

**పరకాల- ప్రభాతవార్త**

రాష్ట్రంలో సాగుతున్న అరాచక పాలన వల్ల అన్ని వర్గాల ప్రజల బతుకులు ఆగమైపోయాయని, బీఆర్ఎఉస్ అరాచక పాలనకు చరమ గీతం పాడాలని టీపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పరకాల నియోజకవర్గంలోని ప్రారంభమైన హాత్ సే హాత్ జూడో యాత్ర నడికూడ, పరకాల మండలంలో సాగింది. పట్టణంలోని బస్‌స్టేషన్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో రేవంత్‌వరెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయాలు కేంద్రం రాష్ట్రంలో అధికారం చేపట్టిన రెండు పార్టీలు దోపిడికి పాల్పడుతున్నాయని, ఆ రెండు పార్టీలు దోచుకోవడం తప్ప పంచి పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణను దోపిడి చేస్తున్న కేసిఆర్ సర్కార్ కుటుంబం ఇంటి దారి పట్టడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే రైతు రాజ్యం సాధ్యమని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి పక్కా ఇల్లు లేని కుటుంబాలకు పక్కా ఇళ్లను నిర్మించుకునేందుకు ఇలాంటి ఐదు లక్షలు ఇస్తామన్నారు.

అందరినీ బానిసలుగా మార్చి బానిసల మీద అధికారం చెలాయించాలని చూస్తే వ్యక్తిత్వం ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుది అన్నారు. కేసిఆర్ పాలనలో డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని, దళితులకు మూడెకరాలు ఇవ్వలే, రైతులకు లక్ష రుణమాఫీ చేయలేదన్నారు. ఇటువంటి కల్వకుంట్ల రాజ్యాన్ని ఖతం చేసి ప్రజా రాజ్యాన్ని నిర్మించుకుందామని, జనవరి 1, 2024 లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ఇళ్లు కట్టుకునే ప్రతీ పేదలకు రూ.ఐదు లక్షలు అందించి రైతులకు రూ. రంఎడు లక్షల రుణమాఫీ చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఖాళీగా ఉన్న రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అంజన్‌కుమార్‌యాదవ్, సిరిసిల్ల రాజయ్య, ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎమ్మెల్యే వేం. నరేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, దొమ్మటి సాంబయ్య, మండల అధ్యక్షుడు కత్తూరి దేవేందర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, పబ్బ శ్రీనివాస్‌రావు, పరమేశ్వర్, బొచ్చు రాకేష్ అలీ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

### ఎమ్మార్పీఎస్ ఇంచార్జి మాట్ల వెంకటస్వామి

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27:**



మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని హుస్నాబాద్ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటిన జరిగే మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ, సామాజిక న్యాయం కోసం ప్రజాస్వామ్య బద్ధంగా శాంతియుతంగా పోరాటాలు చేయాలని లక్ష్యసాధనకు అమరులైన వారి కోసం అమరుల ఆశయాలను కొనసాగించాలని అన్ని గ్రామాల మండలాల్లో అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

## సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



**మామునూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 27:**
ఖిలా వరంగల్‌లోని జక్కలొద్ది, బెస్తం చెరువు, పరిధిలో నిరుపేదలు గత తొమ్మిది నెలలుగా గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న వారికి జివో నంబర్ 58ప్రకారం క్రమబద్ధీకరించి మౌళక సదుపాయాలు కల్పించాలని రంగశాయిపేట ఏరియా కమిటి కార్యదర్శి మాలోతు సాగర్ ఆధ్వర్యంలో సిపిఎం బృందంతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.
ఈ సంధర్భంగా మాలోతు సాగర్ బాట్లాడుతూ రాష్టం ఏర్పడి తోమ్మిది సంత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చ లేదని అన్నారు. డబుల్ బెడ్రూమ్స్ ఇండ్లు, ఇండ్లకు పట్టాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందని ఎన్నికల తర్వాత గాలికి వదిలేసిందని అన్నారు. నగంలోని చాలా మంది కుటుంబాలు ఇండ్ల కిరాయిలు కట్టలేక ప్రభుత్వ భూముల్లో గుడిపెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారని వారికి పట్టాలు ఇచ్చి ఇండ్లు నిర్మంచి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటి సభ్యులు మాలోతు ప్రత్యూష, గణిపాక ఓదెలు, సింగారపు దాసు, మన్నూరు జ్యోతి, గజ్జ చందు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మెగా సైన్స్‌ఫెయిర్

### అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్ దేశాయిపేట రోడ్డులోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వైజ్ఞ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన వేడుకలు సైన్స్ ఫేయిర్ ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్‌రామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం పది గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు నిర్వహించడం జరిగిందని ఇందులో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు వైజ్ఞ విజ్ఞాన ప్రదర్శనలో తల్లిదండ్రులకు, విచ్చేసిన అథితులకు వారు స్వయంగా తయారు చేసిన రోబోటిక్స్, సిక్రేట్ ఆఫ్ సైన్స్, ఫన్ విత్ సైన్స్, సీపీసీ టెక్నిక్స్, ప్రాజెక్టు మెటీరియల్స్‌తో వివరాలను వివరించడంతో పాటు వైద్య రంగంలో మెలుకువలు, అదేవిధంగా సీపీఆర్ గురించి అవగాహన కల్పిస్తూ ఫుడ్ కోర్టుతో నేటి ఆహారపు అలవాట్లను తీసుకోవాల్సి న జాగ్రత్తలను, పాటించడం పట్ల వివరించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను చూసి తల్లిదండ్రులు ఎంతో మురిసిపోయారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా విచ్చేసిన అతిథులకు తల్లిదండ్రులకు, విద్యార్థులు సృష్టించిన డెవిల్ రూమ్ ఎంతో ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రేణుక, ఎఇవో అధికారి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.



# పరకాల వార్త

## గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పరకాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



పరకాల నియోజకవర్గంలోని గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సంబంధించిన గోడ పత్రికను పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించారు.హనుమకొండలోని ఆయన నివాసంలో సోమవారం మార్చి 3న జరిగే స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ఆలయ కమిటీ,అర్చకులు శాలువతో సత్కరించి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుండి మార్చి 13వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయన్నారు.జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడంలో సఫలమవ్వాలని కమిటీ సభ్యులకు సూచించారు.గత జాతరలో జరిగిన భక్తులకు కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.మొన్న జరిగిన రాజగోపురం శిఖర ప్రతిష్ఠ మహోత్సవాల్లో ఆలయ అభివృద్ధికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చెప్పిన ప్రతిపాదనలు సిద్ధం చేసివ్వాలని ఆదేశించారు.నేటి నుండి జాతర ముగిసే వరకు విద్యుత్,నీటి సరఫరా,అగ్ని మాపక,పోలీస్ శాఖల అధికారులు అందుబాటులో ఉంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దేవస్థానం కమిటీ సభ్యులు, పూజారులు, సంబంధిత అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు పరకాలకు తమ్మినేని రాక

### రౌతు మనోహం స్థూప ఆవిష్కరణ

పరకాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

సిపిఎం దివంగత నాయకుడు రౌతు మనోహర్ స్థూపావిష్కరణ కార్యక్రమానికి మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రానున్నట్లు ఆ పార్టీ జిల్లా కన్వీనర్ బొట్ల చక్రపాణి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌతు మనోహర్ తన బాల్య దశ నుండి తుది శ్వాస విడిచే వరకు సిపిఎం పార్టీలో నాయకుడిగా కొనసాగుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని కొనియాడారు.నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ ప్రజలే తమా జీవితంగా గడిపిన అమరులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే కామ్రేడ్ మనోహర్ స్మారక స్థూపాన్ని పరకాల పట్టంలోని వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.ఈ స్థూపావిష్కరణకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య హాజరుకానున్నారని తెలియజేశారు.ఈ సందర్భంగా జరిగే సభను విజయవంతం చేయడానికి ప్రజలు ప్రజాస్వామ్యవాదులు అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వైద్య విద్యార్థిని మృతికి బీఆర్ఎస్ నేతల సంతాపం

పరకాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

వైద్య విద్యార్థిని ధారావత్ ప్రీతీ నాయక్ మృతి పట్ల పరకాల పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాప తెలియజేశారు. ఆమె మృతి అత్యంత బాదాకరం అన్నారు. ప్రీతి ఆరోగ్యంగా తిరిగి వస్తుందని అందరం ఆశించామని పేర్కొన్నారు. కానీ ఆమె మరణ వార్గ వినవలసి వస్తుందని ఊహించలేదని చెప్పారు. ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు జరగటం దుదృష్టకరమని పేర్కొన్నారు. ఆమె మృతికి కారణమైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్తం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత, రామకృష్ణ, ఎస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు, పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను, పట్టణ అధికార ప్రతినిధి మక్సుద్ అలీ, బీసీ సెల్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్ యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలినాటి సైడ్ కాల్వలు ఏవీ?

### శిథిల్త్ర డెనేజీల పట్టింపు ఏది

### 9 ఏండ్ల దౌర్భగ్య దుస్థితి!

పరకాల- ప్రభాతవార్త



పరకాల పురపాలక సంఘం పరిధిలో తొలి నాళ్లలో వేసిన సైడు కాలువలు శిధిలమై వాటి ఉనికి కోల్పోయాయి.కూలిపోయిన ఆనాడు నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ కూలిపోయి తన ఉనికిని కోల్పోయాయి.9 ఏండ్ల అధికార పార్టీ పాలనలో వాటిని పట్టించుకునే నాధుడే లేడు.వార్డు సభ్యుల పాలన నుంచి కౌన్సిలర్ పదవి స్థాయికి ఎదిగినప్పటికీ 9 ఏండ్ల అధికార కాలంలో సైడు కాల్వలను పట్టించుకున్న వారిలేరని పరకాల పట్టణ ప్రజలు విమర్శిస్తున్న 18 వార్డు సభ్యులు అన్న పరకాల గ్రామం 22 కౌన్సిలర్ల స్థాయికి పురోగతి సాధించినప్పటికీ అభివృద్ధి మాత్రం అదోగతి అయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఏ కౌన్సిలర్ వార్డ్ చూసిన ఏమున్నది గర్వకారణం శిథిల సైడ్ కాలువలు,బురద గుంటలు.స్థానికులు తమ ప్రాంత కౌన్సిలర్లకు తెలిపినప్పటికీ పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు.అందులో ఏకగ్రీవ కౌన్సిలర్ల రూటే సపరేటు ఎందుకంటే మీరేమైనా ఓట్లు వేసి గెలిపించారా అని చిదరించుకుంటున్నారని ఆరోపించారు.అలాంటి వారికి మరో ఛాన్స్ ఉంటుందా అనే ధ్యాస ఉంటుందా ప్రశ్నించుకుంటే తప్ప వారిలో మార్పు రాదన్న విషయాన్ని రావాలని పలువురు అనుకుంటున్నారు.కౌన్సిలర్ పదవి అంటే ఎమ్మెల్యే కంటే పెద్దదని భావించుకుంటున్నారని ఆయా ప్రాంతాల ప్రజలు ఈసడించుకుంటున్నారు.ఇప్పటికైనా ఆయా కౌన్సిలర్ల పరిధిలో శిథిలమైన డ్రైనేజీలను నిర్మించాలని అలాగే సైడు కాలువలు లేని ప్రాంతాలలో నూతనంగా డ్రైనేజీలు అసంపూర్తి సైడు కాల్వలను నిర్మించి లోతట్టు ప్రాంత వాసుల బాధలను తొలగించాలని 22 వార్డుల కౌన్సిలర్ల ప్రాంతవాసులు కోరుతున్నారు.కాగా కమిషనర్ మున్సిపల్ చైర్మన్‌లు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## అపరిష్కృత సమస్యలపై బిజెపి సమరం

### చర్చించిన ఇద్దరు నేతలు

### ఎమ్మెల్యే వాగ్ధానాలపై జన చైతన్యం

పరకాల- ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల సమయంలో హామీలను కురిపించి ఆ వరాలను అమలు చేయకుండా అపరిస్కృతంగా అభివృద్ధిని ప్రజలకు తెలిసేలా బిజెపి పార్టీ వర్గాయులు సమర శంఖం పూరించి సంగ్రామం కొనసాగించాలని ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, హుజురాబాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సోమవారం చర్చలు కొనసాగించారని ఆ పార్టీ వర్గీయులు చెబుతున్నారు. ప్రధానంగా దళితబందు అమలు, డబల్ బెడ్ రూమ్ విషయంతో పాటు అభివృద్ధి పనుల వైఫల్యాలపై దృష్టి సారించి ప్రజలకు తెలిసేలా శంఖారావం పూరించాలని నిర్దేశించారు. ఇదిలా ఉండగా బిక్షపతి బిజెపిలో చేరినప్పటి నుండి ధర్మారెడ్డిపై విసుకు పడుతున్నరన్నది ప్రజలకు తెలిసిందే. పరకాల సెగ్మెంట్లో ధర్మారెడ్డి ఉనికి లేకుండా చేయడమే ధ్యేయంగా ప్రతి సమావేశంలో విమర్శిస్తూనే ఉన్న విషయం విధీతమే. రైతాంగాన్ని మోసగించి అక్రమంగా మొరం దందా కొనసాగిస్తున్నాడని, అలాగే రైతుల భూములను కబ్జా చేస్తూ కబ్జా చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలను ప్రజలకు వివరించాలన్నారు. పరకాల మున్సిపాలిటిలో జరుగుతున్న అక్రమాలు అభివృద్ధి పనుల వైఫల్యంపై ప్రజలను చైతన్యం చేయాలని ఈటెల మొలుగూరి ప్రధానంగా దృష్టి సారించినటత్లు పార్గీ వర్గీయులు తెలిపారు. మున్సిపాలిటి అక్రమ లేఔట్ల చందాకు పాల్పడుతున్న విషయంపై సమరం సాగించాలని మున్సిపాలిటీలో అంతర్గతంగా జరుగుతున్న పరిస్థితులపై రాజకీయం కొనసాగించే విషయం ప్రజలకు వివరించాలని నిర్ణయించు కున్నట్లు అనుకుంటున్నారు. దామెర చెరువు మత్తడి, మినీ ట్యాంక్ బండ్ పనులు, అక్రమణకు గురైనా కాలువలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలను తెలిసేలా చూడాలన్నారు. ఉప ఎన్నికల సమయంలో హుజురాబాద్ నియోజకవర్గంలో 100 శాతం దళిత బంధు అమలు చేశారన్నారు. అలా పరకాల నియోజకవర్గంతో పాటు మిగతా నియోజకవర్గాలలో అమలు చేయకపోవడం దళితులను మోగించడమేనని, దళితులకు మూడెకురాల భూమి అని చెప్పిన పార్టీ చేసిన మోసాన్ని దళితులకు తెలిసేలా చేసి వారికి చేరువా కావాలని నిర్దేశించారు. ఆ ఇద్దరు నేతలు ప్రత్యేకంగా సమావేశమై పరకాలలో బిజెపి జెండా ఎగురవేయాలని పథకాన్ని రూపొందించినట్లు విషదమవుతోంది.

## ఎస్సీల వర్గీకరణకు చట్టబద్దత కల్పించకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ

### - ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు

### బొడ్డు శాంతిసాగర్‌మాదిగ

పరకాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు మాట ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకుండా చట్టబద్దత కల్పించకుండా బిజెపి పార్టీ మాదిగలను మోసం చేస్తోందని ఎమ్మార్పిఎస్ హన్మకొండ జిల్లా నాయకులు బొడ్డు శాంతిసాగర్ మాదిగ అన్నారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మార్చి 15న జరిగే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ దిగ్భంధం విజయవంతం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మాదిగల సంగ్రామ పాదయాత్రలలో భాగంగా ఈ నెల 22న ధర్మసాగర్ మండలంలో ప్రారంభమై పాదయాత్ర ఆరవ రోజు పరకాల పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఘన స్వాగతం పలికారు. అనంతరం బొడ్డు శాంతిసాగర్ మాదిగ మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో గత రెండు దశాబ్ధాలుగా జరుగుతున్న వర్గీకరణ పోరాటానికి ఆదినుండి మద్దతు తెలుపుతూ వస్తున్న బిజెపి పార్టీ 2014లో కేంద్రంలో అధికారంలో రాక ముందు బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 100 రోజుల్లో వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని మాట ఇచ్చి, అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడుస్తున్నా కూడా వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించకంఉడా మాదిగలను మోసం చేస్తోందని దాని వల్ల మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ వాట రాకుండా మాదిగలు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో అభివృద్ధిలో నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 15న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను లక్షలాది మంది మాదిగలతో దిగ్భంధం చేస్తామని హెచ్చరించారు. రాజధాని హైదరాబాద్ ద్రిగ్భంధం విజయవంతం చెయ్యటం కోసం ప్రతి మాదిగ హైదరాబాద్‌కు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంద రాజుమాదిగ, జిల్లా ఇంచార్జి గంగారపు శ్రీనివాస్‌మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కో కన్వీనర్ పావుల సుబ్బయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను, సోధ రామకృష్ణ, రేగూరి విజయపాల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ఎంఆర్‌పిఎస్ నాయకులు బొచ్చు మోహన్, బొచ్చు మహేష్, మాదిగ, గోనెల రాజేష్, బొజ్జ హేమంత్, ఒంటేరు వరుణ్, కొట్టె కళ్యాణ్ బొచ్చు అనంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాధారమైన ఆరోపణలు..



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : కేయూలో రెగ్యులర్ కోర్సులలో ఫుల్‌వర్క్‌లోడ్‌తో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించే ప్రక్రియలో అక్రమాలు జరిగాయని ముడుపులు ముట్టాయని వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షుల డాక్టర్ వై.రాంబాబు తెలిపారు. కేయూ గెస్ట్‌హౌస్‌లో జరిగిన పార్ట్‌టైం అధ్యాపకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని 2013 నుంచి గత పదిసంవత్సరాలుగా వివిధ రూపాలలో పోరాడుతూ అధికారులకు విజ్ఞప్తి చేసిన దృష్ట్యా ఆచార్య తాటికొండ రమేష్ కాకతీయ యూనివర్సిటీకి వైస్‌ఛాన్సలర్ అయిన తరువాత పార్ట్‌టైం అధ్యాపకుల పక్షాన జీవోనెంబర్ 11లో ఉన్న అర్హత ఉన్న 30మంది పార్ట్‌టైం అధ్యాపకులతోపాటు ఫుల్‌వర్క్ లోడ్‌తో అర్హత ఉన్న 120మంది పార్ట్‌టైం అధ్యాపకులకు కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో అవగాహన లేని కొంత మంది ఇచ్చిన తప్పుడు సమాచారంతో వీసీపైన పార్ట్‌టైం అధ్యాపకులపైన వచ్చిన ఆరోపణలు నిరాధారమని, ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నామని, తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని విశ్వవిద్యాలయం అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వైస్‌ఛాన్సలర్ మాకు అవకాశం కల్పించడానికి ప్రభుత్వం వద్దనుంచి అనుమతికోసం నిజాయితీగా ప్రయత్నం చేస్తుంటే వారిపై నిరాధారమైన ఆరోపణలు చేయవద్దని విజ్ఞప్తిచేశారు. మా ఆవేదనను అర్థం చేసుకుని విశ్వవిద్యాలయం అధికారులు అర్హత ఉన్న పార్ట్‌టైం అధ్యాపకులకు కాంట్రాక్టు అధ్యాపకులుగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో పార్ట్‌టైం అధ్యాపకుల సంఘం జనరల్ సెక్రటరీ డాక్టర్ డి.నరేంద్రనాయక్, డా.తిరునహరి శేషు, డా.జి.ప్రశాంత్, డా.ఎన్.నవీన్, డా.ఎన్.శ్రీధర్, డా.బి.ప్రగతి, డా.ఎ.సురేష్, డా.ఈ.రమేష్, డా.కె.ఫణిందర్, డా.స్వామిచరణ్, డా.శ్రీనివాస్, డా.రవీందర్‌రెడ్డి, డా.మయూరి శ్రీవాత్సవ, డా.జి.దేవోజీనాయక్, డా.లక్ష్మీనారాయణ, డా.టి.భిక్షపతి, డా.పి.కిరణ్, సుధీర్ పాల్గొన్నారు.

# నేటి సేవాలాల్ జయంతి ఉత్సవాలు వాయిదా



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో టీటీఎస్ఎఫ్ ఇన్‌చార్జి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు వెంకన్న నాయక్, ప్రెసిడెంట్ నేతావత్ రవీందర్ ఆధ్వర్యంలోజరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేయూలో ఈనెల 28న జరగబోయే తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ముగింపు ఉత్సవాలను వాయిదా వేస్తున్నామన్నారు. గిరిజన బిడ్డ వైద్యవిద్యార్థిని ధరావత్ ప్రీతి మరణించిన కారణంగా వాయిదా వేస్తున్నామని, త్వరలోనే మళ్లీ సమావేశమై తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ప్రతీ మరణానికి కారణమైన సైఫ్‌ను ఉరిశిక్ష వేయాలని, మద్దతుగా ర్యాలీచేసిన డాక్టర్లను కాలేజీ యాజమాన్యం తక్షణమే విధుల నుంచి తొలగించాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, హుస్సేన్, అజయ్, నరేష్, చందులాల్, మనోహర్, సోమేశ్‌నాయక్, భీమ్‌సాగర్, చందు,రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నాయకుల బెదిరింపులకు అధికారులు బయపడవద్దు

**ఎంపీడీఓ, గ్రామ కార్యాలయాలను ముట్టడిస్తాం. లోడె శ్రీనివాస్**



మంగపేట ఫిబ్రవరి27, ప్రభాతవార్త

మంగపేట మండలంలో అధికారులపై కొందరు నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు అధికారులు బయపడ వద్దని ఆవిధంగా తల్గొగ్గి పనులు చేస్తే ఎంపీడీఓ, గ్రామ పంచాయితీ కార్యాలయాలను ముట్టడిస్తామని మంగపేట మండల బిజెపి అధ్యక్షులు లోడె శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం ఆయన సుదీర్ఘ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

మంగపేట మండలంలో గత 15సంవత్సరాలకు పైగా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగకపోవడంతో కొంత మంది నాయకులు గుత్తాధిపత్యం మితిమీరి పోయిందని మండల ప్రత్యేకాధికారులపై ఒత్తిడి చేస్తూ ఉపాధి హామీ పథకం క్రింద వచ్చిన కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుండి స్థానిక ఎమ్మెల్యే నిధుల నుండి అని చెప్పుకుంటూ గ్రామ కార్యదర్శులను బెదిరిస్తూ వారి ఇష్టానుసారంగా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఇటువంటి దుందుడుకు చర్యలను బిజేపీ తీవ్రంగా ఖండిస్తుందని శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగపేట ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ, ఎంపీఓ మీరు ఎట్టి పరిస్థితుల్లో రాజకీయ నాయకుల ఒత్తిడులకు లొంగవద్దని ఈసందర్భంగా ఆయన తెలిపారు. ప్రతీ గ్రామ కార్యదర్శి వారి నిబంధలకు అనుకూలంగా లోబడే గ్రామ సభలు నిర్వహించి గ్రామస్తుల సమక్షంలోనే ఎక్కడ అభివృద్ధి పనులు అవసరం ఉంటాయో అక్కడే తీర్మాణం చేసి పనులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీలకు సంబంధించిన నాయకుల బెదిరింపులకు తలొగ్గోద్దని హెచ్చరించారు. అంతేగాని దానికి విరుద్ధంగా అభివృద్ధి పనులను వారి ఇష్టానుసారంగా కెటాయిస్తే సహించేది లేదని మండల కేంద్రంలోని ఎంపిడిఓ, గ్రామ పంచాయితీ కార్యాలయాలను బిజేపీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. అదే విధంగా వ్యవహరిస్తే ఈసమస్యను జిల్లా కలెక్టర్, సంబందిత జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తలొగ్గిన అధికారులపై చర్యలుత ఈసుకోవాలని పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అన్ని పార్టీల మధ్య సమన్వయంతో ఏకాభిప్రాయం రావాలని ఆయన డిమాండ్ చేశారు ప్రతీ పనీ గ్రామ సభల్లో తీర్మాణం చేసిన తర్వాతే పనులు చేపట్టాలని అవిధంగా వ్యవహరించక పోతే మండల స్థాయి, గ్రామ కార్యదర్శులదే పూర్తి భాధ్యత అని ఆయన హెచ్చరించారు. న్యాయంగా ఉండే అధికారుల వెంట బిజేపీ ఉంటుందని తెలిపారు. ఈవిషయాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయితీ అధికారి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు.

# పంచాయతీ కార్మికుల బిక్షాటన

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం ఇంటింటి బిక్షాటన చేపట్టారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పాలకుర్తి నుండి ఇందిరా పార్కు వరకు చేపట్టిన ముగింపు సభను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బదాసి అశోక్ ఆధ్వర్యంలో మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బిక్షాటన కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ఎండగట్టాలన్నారు. కార్మిక చట్టాలను మరింత భలోపేతం చేసుకోవాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు కార్మికులంతా ఐక్యతతో ఉద్యమాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాకయ్య, ఐలయ్య, శ్యామ్ కుమార్, హరిబాబు, మదర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## సైన్సు.. సమాజం ఒకదానికి ఒకటి ముడిపడి ఉన్నాయి

**-రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు**



ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : సైన్సు.. సమాజం ఒకదానికి ఒకటి ముడిపడి ఉన్నాయి అని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ అధ్యక్షతన సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలను ప్రారంభిస్తు విద్యార్థులను, పరిశోధకులను, బోధన, బోధనేతర సిబ్బందినుద్దేశించి సైన్స్ ఫర్ ది సస్టైనబుల్ డెవలప్మెంట్ ఆఫ్ సొసైటీ అనే అంశంపై ప్రసంగించారు. ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త ఉస్మానియా విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆచార్యకె.పురుషోత్తం రెడ్డి తన కీలక ఉపన్యాసంలో మాట్లాడుతూ కాలుష్య మహమ్మారి బారిన బడకుండా ఉండడానికి మనం చేయవలసిన బాధ్యత చాలా ఉందన్నారు. రాజకీయంగా మార్పు రావాలని, విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలని అన్నారు. ప్రముక శాస్త్రవేత్త సీనియర్ ఐఐసీటీ ఆచార్యులు ఆచార్య ఎ.వేణుగోపాల్ మాట్లాడుతూ ఓజోన్ లేయర్‌పై కర్బన్ ఉద్గారాల ప్రభావం చాలా ఉందని, గృహోపకరణాలు, పర్యావరణ హితంగా ఉండాలని తెలిపారు. భారతదేశ యువత మంచి సామర్థ్యాలు కలిగి ఉందని, విద్యార్థులు ఆ దిశగా ఆలోచించాలన్నారు. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ఈసందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆచార్య మల్లారెడ్డి, ఆచార్య మల్లికార్జునరెడ్డి మాట్లాడారు. ఈసంద్భంగా పాఠశాల విద్యార్థులు, యూనివర్సిటీ విద్యార్థులకు ఏర్పాటుచేసిన పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు. ఆచార్య టి.సవితాజ్యోత్స్న సమన్వయకురాలుగా వ్యవహరించగా, ఒప్పంద అధ్యాపకులు, అధ్యాపకులు, సైన్స్ స్కాలర్స్ కమ్యూన్‌బాధ్యులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో విద్యార్థుల రికార్డుల పరిశీలన



చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని పలు పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల మూల్యాంకణ రికార్డులను సోమవారం పరిశీలించారు. ఏప్రిల్ 3 నుండి పదో తరగతి వార్షిక పరీక్షలు జరుగునున్నాయి. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశాలతో పదో తరగతి విద్యార్థుల ఫార్మెటీవ్ మార్కులు, కో కరికులర్ సంబంధించిన రికార్డుల పరిశీలన చేపట్టారు. మండలంలోని చెన్నారావుపేట ఉప్పరపల్లి, పాపయ్యపేట హైస్కూల్‌లో టీమ్ అధికారులు ఫ్లోరెన్స్ పాపమ్మల ఆధ్వర్యంలో పరిశీలన కొనసాగించారు. దీనిపై వారు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, జగన్మోహన్, రవీందర్, సంతోష్‌కుమార్, ఇంద్రకర్ణాకర్‌రెడ్డి, రజిని, కిషోర్, శ్రీనివాసరెడ్డిలతో పాటు సీఆర్‌పిలు ఉన్నారు.

# మెడికల్ విద్యార్థి ప్రీతి మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మెడికల్ విద్యార్థి ప్రీతి మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కవిత అన్నారు. సోమవారం నర్సంపేట సీపీఐ పార్టీ కార్యాలయంలో పాలక కవిత మెడిసిన్ చదువుతున్న ప్రీతిని ర్యాగింగ్ పేరుతో సీనియర్ విద్యార్థులు మానసికంగా ఇబ్బందికి గురి చేయడంవలన ప్రీతి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించినట్లు అధికారులు చెబుతున్న అసలు విషయాన్ని విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆడపిల్లల తల్లిదండ్రులు పిల్లలను దూర ప్రాంతాలకు పంపించి చదివించాలంటే భయబ్రాంతులకు గురి కావాల్సిన పరిస్థితులు కనబడుతున్నాయని మహిళలకు రక్షణ కల్పించడంలో ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన అవి సక్రమంగా అమలు చేయకపోవడం వలన మహిళలపై అత్యాచారాలు దాడులు పెరుగుతున్నాయని ప్రభుత్వాలు చిత్త శుద్ధితో మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శైలజ, ఎం. అమూల్య, పర్వీన, సోని, అంకుష్, బి.కట్టమ్మ పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గత సంవత్సర కాలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీ నిధులను విడుదల చేయకపోవడంతో గ్రామాలలోని పంచాయతీలకు సంబందించిన అభివృద్ధి పనులు కుంటు పడుతున్నాయని వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నానబోయిన రాజారాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో మూకుమ్మడిగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజారాం మాట్లాడుతూ దేశానికి పల్లె సీమలే పట్టుకొమ్మలని అలాంటి గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ఇచ్చే నిధుల ద్వారానే అభివృద్ధి చేయాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో అభివృద్ధి పనులు కుంటుపడటమే గాక చేసిన పనులకు బిల్లులు రాక అప్పుల పాలు అవుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకనొక సమయంలో గ్రామాల్లో సర్పంచ్‌లు తిరిగే పరిస్థితి లేదని వారు వాపోయారు. గ్రామ పంచాయతీల్లో పనిచేసే మల్టీ పర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని వారు పేర్కొన్నారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడం ఒక ఎత్తు అయితే తెచ్చిన అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నామని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబందిత పంచాయతీరాజ్ శాఖా మంత్రి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు క్రమం



తప్పకుండా గ్రామపంచాయతీ నిధులు విడుదల చేయాలని లేని పక్షంలో సర్పంచ్‌లకు ఆత్మహత్యలే శరణ్యమని సర్పంచ్‌ల ఫోరం పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, చింతపట్ల సురేష్, గోనె శ్రీదేవి, మామిండ్ల పెద్దమోహన్‌రెడ్డి, ఊరటి అమరేందర్‌రెడ్డి, మల్లాడి కవిత విజేందర్‌రెడ్డి, జాటోతు పద్మ తిరుపతినాయక్ తదితర గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మెడికో ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

**కేఎంసీ ప్రిన్సిపాల్, హెచ్‌వోడీలను సస్పెండ్ చేయాలి**

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మెడికో ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని, కేఎంసీ ప్రిన్సిపాల్, హెచ్వోడీలను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ కేంద్రంలో ప్రీతి మృతికి నిరసనగా పెద్ద ఎత్తున ర్యాలీ తీసి మానవహారం వరంగల్ నర్సంపేట కూడలిలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఘటనపై ప్రభుత్వ చర్యలు శూన్యం, చర్యలు తీసుకోక పోవడం మూలంగానే మళ్ళీ మళ్ళీ ఘటనలు జరుగుతున్నాయన్నారు. ర్యాగింగ్ నిరోధక కమిటీలను ప్రతి విద్యాసంస్థల్లో ఉండాలని, 1997 ర్యాగింగ్ నిరోధక చట్టం, 2009 సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ తెలియజేస్తున్నాయి. వాటిని మన రాష్ట్రంలో అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్,




జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, జిల్లా కమిటీ సభ్యులు బుడిగె తిరుపతి, నాయకులు కుదురుపాక ముఖేష్, అనిల్, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయకుంటే బీఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదు

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఎన్నికల హామీలు అమలు చేయకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం పతనం తప్పదని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ అన్నారు. నర్సంపేట తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంసిపిఐ(యు) ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం అన్యాయమని, స్వయంగా ముఖ్యమంత్రి వరంగల్‌లో బస చేసి పేదలందరికీ జీవో 58 ప్రకారం ఇంటి పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని బహిరంగంగా ప్రకటించిన ఇప్పటి వరకు




ఆచరణకు నోచుకోలేదన్నారు. 33 జిల్లాలు ఏర్పాటు చేసి ఒక వరంగల్ జిల్లా తప్ప మిగతా అన్ని జిల్లాల్లో జిల్లా, పాలనాధికారుల కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజలకు అందులో అందుబాటులోకి తెచ్చారు కానీ, వరంగల్ జిల్లా ప్రజలు మాత్రం పక్క జిల్లా హనుమకొండలో ఉన్న వరంగల్ జిల్లా కార్యాలయానికి వెళ్లాల్సిన దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రుల బృందం పర్యటించి ఏ ఒక్క రైతు కూడా పరిహారం అందించలేదన్నారు. అర్హులైన నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారంగా నిరుద్యోగ భృతి చెల్లించాలని, పోడు భూముల అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) డివిజన్ నాయకులు గాదగోని బాబు, అనుముల రమేష్, కేశెట్టి సదానందం, రమేష్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్‌లో సైడు కాల్వ నిర్మాణ పనులు ప్రారంభం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సైడు కాల్వ నిర్మాణ పనులు సోమవారం ప్రారంభం అయ్యాయి. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో ఎంపిటిసి నిధుల నుండి రూపాయలు 2.30లక్షలు కేటాయించారు. అట్టి నిధులతో స్థానిక మాల కాలనీ నుండి ప్రధాన రహదారి వరకు సైడు కాల్వతో పాటు కల్వార్టు నిర్మాణం చేయనున్నారు. ఈ పనులను గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, కదారి సాయిలు, సొసైటి చైర్మన్ మురహరి రవి, అమ్మ రాజేష్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నార్లపురం ఐలయ్యలు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రధాన



కార్యదర్శి జన్ను నరేష్, అమ్మ ఐలయ్య, గోవిందు సంపత్, సాంబయ్య, బీమాచారి, రాంధాస్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్య

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



ఖానాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యా ర్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఖానాపురం మండలంలోని బుధరావుపేట గ్రామంలో మన ఊరు- మనబడి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నూతన బిల్డింగ్ మూత్రశాలలు, డైనింగ్ హాల్, వాష్‌బేషన్, ఊర్దు మీడియం తరగతి గదుల నిర్మాణం కోసం రూపాయలు 38.60లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రిబ్బెన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంకు పెద్ద పీట వేస్తుందని దీన్ని అందుపుచ్చుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, వైస్ ఎంపిపి రామసహాయం ఉమ- ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక అకాల వర్షాలతో రైతుల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని ఎంసిపిఐయు జిల్లా నాయకులు నాగెల్లి కొమురయ్య అన్నారు. మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ముందు ఎంసిపిఐయు ఆధ్వర్యంలో ధర్నా చేసి ఎంఆర్వో సంపత్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. నిరుపేదలందరికి జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలు ఇచ్చి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం చేపడుతామని చెప్పి ఒక్కరికి కూడా తేలేదన్నారు. జిల్లాలో ఒక్కరికి కూడా నిరుద్యోగ భృతి ప్రకటించలేదన్నారు. వరంగల్ జిల్లా కేంద్రం కార్యాలయాలను అజాంజాహిమిల్లులో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. పోడు భూముల రైతులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం బేషరతు హక్కు పత్రాలు రైతులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లబోయిన రాజు, పేరబోయిన ఐలయ్య, పేరబోయిన చేరాలు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న శ్రీదేవి

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ తన పుట్టిన రోజు సందర్భంగా సోమవారం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గానికి లిప్టు పనులకు శంకుస్థాపన చేసేందుకు మంత్రి కేటీఆర్ రాగా ఆయనతో రాజేశ్వర్ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా మొదటి నుండి పల్లా రాజేశ్వర్ రెడ్డిని అభిమానించే ఎంపీపీ శ్రీదేవి, ఆమె భర్త సుధీర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకె అందజేయగా ఆయన ఎంపీపీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



# మెడికో విద్యార్థి ప్రీతి మృతి కారకులను కఠినంగా శిక్షించాలి

### -ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడుల కావత్ నరసింహానాయక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** మెడికల్ విద్యార్థి ప్రీతి మృతికి కారకులైన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు లాకావత్ నరసింహానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రీతి కుటుంబానికి న్యాయం జరగాలంటూ మృతి కారకులను కఠినంగా శిక్షించాలంటూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహానాయక్ మాట్లాడుతూ.. గత ఐదు రోజులపాటు ర్యాగింగ్ కారణంగా ధరావత్ ప్రీతి మెడికో విద్యార్థి నిమ్స్ హాస్పిటల్‌లో మృత్యువుతో పోరాడి చనిపోయింది. చనిపోవడానికి కారణమైన సైఫ్ అనే సైకోని కఠినంగా శిక్షించాలని, రాష్ట్ర ప్రభుత్వం ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయకపోవడం వలనే ప్రీతి చనిపోయిందని అన్నారు. ప్రీతి ఆత్మహత్య చేసుకోలేదని, ముమ్మాటికి హత్యనని హత్యచేసిన సైఫ్‌ను ఉరితీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పది లక్షలు ఎక్స్ గ్రేషియా ప్రకటించడం ఏంటని ప్రశ్నించారు. ప్రీతి జీవించి ఉంటే మెడికో విద్యార్థిగా మంచి భవిష్యత్తు ఉండేదని, ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని అమలు చేయకుండా ప్రీతి మరణానికి పరోక్షంగా కారణమైన ప్రిన్సిపాల్, సూపరిండెంటలను కఠినంగా శిక్షించి, రూ.కోటిని ఎక్స్ గ్రేషియా ఇచ్చి, ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో భారీ ర్యాలీ తీశారు. నల్లబ్యాడ్జీతో నిరసన తెలిపారు. ప్రీతి ఆత్మశాంతించాలని మౌనం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా సురేష్, దరంసోత్ రాజు, బూక్యా వెంకటస్వామి, పాద్యా దేవసింగ్, ఉద్యోగ సంఘాల నాయకులు, కొర్ర రఘురాం, మాలోత్ శ్రీరాములు, పాడ్యా తులసిరాం, భూక్యా సోమ, బానోత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# నాగులమ్మ జాతర ప్రచార కరపత్రాలను ఆవిష్కరించిన ఆలయ ప్రధాన పూజారి

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** మంగపేట మండలం రాజుపేట గ్రామంలో ప్రతి రెండేళ్లకు ఒకసారి పాల్గుణ శుద్ధ పౌర్ణమిన 2023 మార్చి 7 నుండి 11 వరకు జరిగే శ్రీ నాగులమ్మ మహా జాతర వాల్ పోస్టర్లను శ్రీ నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి, మేనేజింగ్ ట్రస్ట్ చైర్మన్ బాడిశ రామకృష్ణ స్వామి, వడ్డెలు, పూజారులు ఆలయ కమిటీ సభ్యులు విడుదల చేశారు. అనంతరం ఆలయ ప్రధాన పూజారి రామకృష్ణ స్వామి మాట్లాడుతూ.. శ్రీ నాగులమ్మ మహా జాతర మార్చి 7,8,9,10,11 ఐదు రోజులు అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. మార్చి 7 మండే మెలుగుట, 8వ తేదీన యెర్రట్టల గుట్ట నుండి సదాలమ్మ దేవతను తీసుకుని రావడం, 10వ తేదీన మొక్కులు చెల్లించుట, 11వ తేదీన అమ్మవార్లు తిరిగి వన ప్రవేశం చేయుట జరుగుతుందని



జాతరకు వచ్చే భక్తులకు హన్మకొండ, భద్రాచలం, హైదరాబాద్, ఖమ్మం నుండి బసు సౌకర్యం కలదని అన్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివాసీ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తెలంగాణ ఫోక్ సాంగ్స్ డాన్సర్ జాను లిరితో ప్రత్యేక నృత్య ప్రదర్శన కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాడిశ నాగ రమేష్, కొమరం ధనలక్ష్మి, మయబోయిన శివ, సోడి శ్రీను, స్వరూప, కొమరం మాధవరావు, పూజారులు, వడ్డెలు మడకం లక్ష్మయ్య, వీరయ్య, సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, వీరయ్య, ఈసం సమ్మక్క, మయబోయిన శివకట్టం సమ్మక్క, సోడి శివ నాగేశ్వరి, కారం రమాదేవి, చౌలం భవాని, భీమల లక్ష్మి, పోలిశెట్టి స్వరూపతోపాటు శ్రీరామకృష్ణ సేవ ట్రస్ట్ సభ్యులు జానపట్ల జయరాజ్, బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, చిక్కుల్ల శ్రీకాంత్, చిట్యాల రాజశేఖర్, బోడ ప్రవీణ్, పిట్టల చంటి, కర్రి రాంమోహన్, కొమరం రవికుమార్, కుర్సం నరేష్, కోర్స శ్రీకాంత, చౌలం మధు, మంచాల నాగేంద్ర, మునిగేల మహేష్, చిట్యాల బాలకృష్ణ, కుల పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, కారం రాజేష్, బాడిశ శ్రావణ్, బొగ్గుల కృష్ణమూర్తి, గట్టిపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికలను జరిపించాలి

### -ఎమ్మార్పీఎస్ మంగపేట మండల ఇంచార్జి గుగ్గిళ్ల సురేష్



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా మంగపేట మండలంలో గత పదిహేను సంవత్సరాల నుండి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ మండల స్థానిక ఎన్నికలు లేవు ఈ 2023-24 సంవత్సరాలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మంగపేట మండలంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు లేక గ్రామాలు అభివృద్ధి కావడం లేదు. మంగపేట మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అన్ని కులాల ప్రజలు సమానంతంగా వారు నివసిస్తున్నారు అని కులాలు ఉన్న మండలాన్ని కోర్టులో ఉన్న కేసును కొట్టి వేసి అన్ని కులాలు ఉన్న ప్రాంతం అభివృద్ధి ఆయ్ సమయంలో సర్పంచ్ ఎలక్షన్ లేక కేసును కొట్టి వేసి అన్ని కులాలు ఉన్న ప్రాంతం అభివృద్ధి ఆయ్ సమయంలో సర్పంచ్ ఎలక్షన్ లేక సర్పంచులు లేక మంగపేట మండలం తల్లిలేని పిల్లలు ఉన్న గ్రామాలుగా కళ్ళు కుండి కూడా కళ్ళు లేనేఁ గ్రామాలుగా విలవిలాడుతునావి, మంగపేట ఇలాంటి మండలంను ఎన్నికలు జరిగించే విధంగా ములుగు జిల్లా కలెక్టర్, మంగపేట తహసిల్దార్, ఎంపీడీవో, మండల స్పెషల్ ఆఫీసర్ మండలపేట మండలంలో ఉన్న ఈ పెద్ద సమస్యను అధికారులు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కోర్టులో ఉన్నక ఏసును కొట్టివేసి తీర్పు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా మంగపేట మండల ప్రజలు కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అని ప్రభుత్వానికి పత్రిక ద్వారా తెలియజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో చిప్పనాపెల్లి బాబు, ఎల్లం దాసరి శ్రీను, ఎల్.అబు, ఎల్.నర్సింహారావు, ఎల్.అనిల్, ఎల్.గంగాధర్, వాంగూరి పోశమ్మ, పూస ఎల్లమ్మ, చిప్పనాపెల్లి స్వరూప, తోకల ఎంకమమ, ఎల్లందాసరి లక్ష్మి, చిప్పనాపెల్లి రాములు, ఎల్.పుల్లయ్య, ఎల్.రాంబాబు, ఎల్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ప్రభుత్వ విప్‌ను కలిసిన డా.అప్పయ్య

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రానికి వచ్చిన ప్రభుత్వ విప్ రేగ కాంతారావును డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ములుగు జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రోగ్రాంల గురించి ఆయనకు వివరించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం యొక్క వివరాలను రేగ కాంతారావు డా. అప్పయ్యను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 80 వేల 31 మందిని స్క్రీన్ చేయగా అందులో 10765 మందికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరిగిందని, అలాగే ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ 7,433 ఆర్డర్ పెట్టగా ఇప్పటి వరకు 1390 వచ్చినాయని, అందులో నుండి లబ్ధిదారులకు 930 అందజేయడం జరిగిందని డిఎంఅండ్‌హెచ్ఓ తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

### డబుల్ బెడ్రూం ఇళ్లు పేదలకు కేటాయించాలి

### ములుగు జేపిసి చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్



**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలని కోరుతూ ములుగు జిల్లా జేపిసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో పేదలు ఆదివారం ములుగు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహసీల్దార్ సత్యనారాయణ స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇళ్ల జాబితాను సిద్ధం చేసి ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ములుగు మండలానికి 96 ఇళ్లు మంజూరు కాగా అవి ఇంతవరకు పూర్తి కాలేదని, గత ఎన్నికలప్పుడు ప్రారంభిస్తే మళ్ళీ ఎన్నికలొచ్చే నాటికి కూడా పూర్తి అయ్యేలా లేవని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే పూర్తి చేసి ప్రజలకు కేటాయించాలని ఆయన పేర్కొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన దనసరి సూర్య



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన వెంగళ ప్రమీల సోమవారం అనారోగ్యం తో మృతి చెందగా ఎమ్మెల్యే సీతక్క కుమారుడు కాంగ్రెస్ యువ నాయకుడు దనసరి సూర్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసనుత సీతారాంనాయక్, జిల్లా నయకులు కణతల నాగేందర్‌రావు, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్; జెట్టి సోమయ్య, ఎంపీటీసీ గోపిదాసు, ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, మచ్చాపూర్ గ్రామ అధ్యక్షులు సోమసాని నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐటి మంత్రి కేటీఆర్‌ను కలిసిన ములుగు ఎంపీపీ

### సిసి రోడ్ల ఏర్పాటుకు రూ. 2 కోట్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**

ఇన్ఫార్మేషన్ టెక్నాలజీ, మున్సిపాలిటి శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావును ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకెను అందజేశారు. ఎంపీపీ పుట్టిన రోజు కావడంతో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వేలేరు, ధర్మసాగర్, చిల్పూరు మండలాలలో ఎగువ ప్రాంతాలకు 3 సాగునీటి లిఫ్ట్‌లను మంజూరుకాగా వాటి శంఖుస్థాపన పనులకు వచ్చి షోడషపల్లి బహిరంగ సభలో పలు అభివృద్ధి పనులపై ప్రసంగించేందుకు వచ్చిన సందర్భంగా ఆమె కేటీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ములుగు పట్టణంలో సిసి రోడ్ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేసినందుకు ఆమె సిఎం కేసిఆర్‌కు, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత వ్ం చేపడుతున్న కంటి



వెలుగు కార్యక్రమం ములుగు మండలంలో పకడ్బందీగా అమలవుతుందని, ఇప్పటికే వేలాది మందికి కంటి పరీక్షలు చేసి అద్దాలు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఆమె వెంట ఎంపీపీ భర్త, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్ ఉన్నారు.

# వైద్యవిద్యార్థిని ప్రీతికి కన్నీటి వీడ్కోలు..

### స్వగ్రామానికి తరలిన ప్రజలు, ప్రజాప్రతినిధులు

### స్వగ్రామంలో ముగిసిన అంత్యక్రియలు

### నా కుమార్తెది ఆత్మహత్య కాదు.. హత్య..

### ప్రీతీ తండ్రి ధరావత్ నరేందర్

### పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క

**కొడకండ్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**

గిరిజన బిడ్డగా జన్మించి తనదైన చురుకుదనంతో చదువులో ఉన్నతంగా రాణిస్తూ వైద్యవృత్తిని ఎంచుకుని పీజీ విద్యను అభ్యసిస్తున్న ధరావత్ ప్రీతీని ర్యాగింగ్ పేరిట పెనుభూతంగా మారి బలితీసుకుంది. తమ బిడ్డ ఎంతో ఆశతో ఎంచుకున్న చదువును తల్లిదండ్రులు ఎన్నెన్నో త్యాగాలకు ఓర్చి బిడ్డ చదువు పూర్తయ్యేవిధంగా ఎదురుచూస్తున్న సమయంలో ప్రతీ ఆశలు, తల్లిదండ్రుల ఆశయాలు మధ్యలోనే సైఫ్ అనే సీనియర్ డాక్టర్ వేధింపులతో మధ్యలోనే నీరుగారిపోయాయి. ధరావత్ నరేందర్ రైల్వే ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన 20ఏళ్ల క్రితం కుటుంబం అంతా జనగామ జిల్లాలోని స్వగ్రామమైన కొడకండ్ల నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్‌కు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ప్రనీతికి ఇద్దరు అక్కలు, ఒక తమ్ముడు ఉన్నాడు. ఇందులో ప్రీతి మూడవ సంతానం, చదువులో మొదటినుంచి చురుకైన విద్యార్థినిగా ఉన్న ప్రీతి (26) అర్థాంతరంగా ఎంజీఎంలో సీనియర్ వేధింపులు తట్టుకోలేక ఐదురోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడి మృతువ్యాత ఒడిలోకి చేరడంతో స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎంతో సరదాగా ఉండే తమ కుమార్తె విగత జీవిగా పడి ఉండడంపట్ల తల్లిదండ్రుల ఆవేదన వర్ణనాతీతంగా నెలకొంది. ప్రతీ మృతదేహాన్ని బలవంతంగా గిర్నితండాకు తరలించారని, బోడుప్పల్‌లోని తమ ఇంటికి తీసుకవెళ్లుతామన్నా పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు. తమ కుమార్తెది ఆత్మహత్యకాదు హత్య అని నరేందర్ బోరున విలపించారు. ప్రీతీ ఎం తీసుకుందో ఇప్పటివరకు నిర్ధారణ కాలేదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినమైన చర్యలు చేపట్టాలని, వేధింపులకు పాల్పడిన సైఫ్‌ను ఉరితీయాలని ప్రీతీ తండ్రి నరేందర్ డిమాండ్‌చేశారు. తమ కుమార్తె ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేఎంసీ ప్రిన్సిపల్, హెచ్‌ఓడీలను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

**– నా కుమార్తెది ఆత్మహత్యకాదు హత్య..: ప్రీతి తండ్రి ధరావత్ నరేందర్**

తమ కుమార్తెది ఆత్మహత్య కాదు హత్య అని, ప్రీతిలాంటి అమ్మాయి మరొకరు బలికాకూడదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తమ కుటుంబంలో ఎవరూ ఇంత చదువుకోలేదని, తమ అమ్మాయిని చూసి గొప్పగా అనుకున్నామని వివరించారు. ఆస్తులమ్మి వారిని చదివించామని, పిల్లలే తమ ఆస్తిపాస్తులనుకున్నామని అన్నారు. కానీ ఆశలన్ని అడియాశలయ్యాయని విచారం వ్యక్తంచేశారు. తమ కూతురిది ఆత్మహత్యకాదు హత్యేనని స్పష్టం చేశారు. ప్రీతి పోస్టుమార్టం రిపోర్టు ఇవ్వలేదని తెలిపారు. నిందితుడు సైఫ్‌తోపాటు వేరేవారు ఉన్నారని ధరావత్ నరేందర్ ఆరోపించారు. సిట్టింగ్ జడ్జితో ఈ కేసును విచారణ జరిపించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ కేసులో వారు అందరూ ఎక్కడ బయటకు వస్తామోఅని ప్రిన్సిపాల్ మంచివారని ప్లకార్డులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతీతి ఆడియోలు ఇంకా ఉన్నాయని, డిసెంబరు నుంచే ఇలా కొనసాగుతుందన్నారు. తమ అమ్మాయితోపాటుగా ఆమె ఉన్నత ఆశయాలన్ని అడియాశలయ్యాయన్నారు.

**–స్వగ్రామం గిర్నితండాలో అంత్య క్రియలు..హాజరైన వివిధ పార్టీల నేతలు..:**

హైదరాబాద్‌లో నిమ్స్‌లో చికిత్సపొందుతూ పీజీ వైద్యవిద్యర్థిని ప్రతీ మృతిచెందింది. ప్రతీ అంత్యక్రియలను జనగామ జిల్లాలోని కొడకండ్ల మండలంలోని స్వగ్రామమైన గిర్నితండాకు ఆమె మృతదేహాన్ని తీసుకరాగా ఇంటివద్ద ప్రీతిని చూసికుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. అనంతరం మృతదేహానికి వారి వ్యవసాయ పొలంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు వివిధ పార్టీలకు చెందిన నేతలు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, దళితరత్న అందె యాకన్న, బీజేపీకిచెందిన మాజీ ఎంపి రవీందర్‌నాయక్, కాంగ్రెస్ నేత జంగారాఘవరెడ్డి, స్థానిక బీఆర్ఎస్‌పార్టీ నేతలు మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ, ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి నేతలు, సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క వారి స్వగ్రామానికి వెళ్లి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వగ్రామానికి ప్రీతీ మృతదేహాన్ని పోలీసు ఎస్కార్ట్‌తో తరలించగా గ్రామంలో ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనకుండా పోలీసులు భారీ ఎత్తున మోహరించారు.

**ప్రతీ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన మంత్రులు..:**

మండలంలోని గిర్నితండా గ్రామంలో డాక్టర్ ప్రీతి కుటుంబాన్ని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయకులు సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా వారిని ఓదార్చారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ జ్యోతిరవీంద్రనాయక్, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ పాల్గొన్నారు.

**ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని విద్యాసంస్థల బంద్..:**

మండలంలోని గిర్నితండా గ్రామంలోని ధరావత్ ప్రీతి మృతికి కారకుడైన సైఫ్‌ను శిక్షించాలని, వారి కుటుంబానికి న్యాయం చేయాలని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ నిర్వహించాయి. ఈసందర్భంగా ఆమె ఆత్మహత్యపై సిట్టింగ్‌జడ్జితో న్యాయవిచారణ జరిపించి సంబంధించిన అధికారులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జైభారత్ ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ భూక్యశ్రీనునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు గుగులోతు వీరేష్‌నాయక్, వివిధప్రజాసంఘాల నాయకులు కోటేశ్వరరావు, సోమన్న, మోహన్‌నాయక్, శ్రీనునాయక్ తదితరులు డిమాండ్‌చేశారు.









## ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్



**మహబూబాబాద్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:**

ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజలను నుండి వచ్చిన పిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ మండలం అనంతారం గ్రామానికి చెందిన రైతులు మైసమ్మచెరువు క్రింద సాగుచేస్తున్న రైతుల భూములకు పైన ఉన్న రైతులకు నీరురాకుండా ఆపుతున్నారని తద్వారా పంటలు ఎండిపోతున్నాయని సమస్యను పరిష్కరించాలని కోరారు. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన గర్రెపల్లి శైలజ సర్వేనెం.66బైఅబై18,71బైఅబై14లో గల 9ఎకరాల 24గుంటలు నా స్వంత భూమిలో దామ్యతండా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ప్రమేయం లేకుండా నా భూమిలో తెలంగాణ క్రీడాప్రాంగాణం ఏర్పాటు చేశారని దానిని వెంటనే తొలగించి నాకు న్యాయం చేయాలని కోరారు. డోర్నకల్ మండలానికి చెందిన ఎస్‌కె ఆశ తన భర్త మరణించాడని తనకున్న ఇద్దరు పిల్లలను కూలీ చేసుకుంటూ పోషిస్తున్నానని తన కుతురు వికలాంగురాలు అని, సిమెంట్‌దిమ్మెలపై ప్లాస్టిక్ కవర్ కప్పుకొని ఇంటిలోనే జీవనం సాగిస్తున్నామని వికలాంగుల కోటా కింద నాకున్న స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థికసాయం చేయాలని కోరారు. ఈ ప్రజావాణిలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా వాణిలో ప్రజల నుండి వినతులు

### అధికారులు స్వీకరించిన పరిష్కరించడంలో విఫలం



**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:**

గ్రేటర్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో సోమవారం నిర్వహించినన ప్రజావాణి కార్యక్రమంలో బల్దియాకు చెందిన వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 60 ఫిర్యాదులు రాగా విభాగాల వారిగా ఇంజనీరింగ్ విభాగం 13, టౌన్ ప్లానింగ్ విభాగం 34, పన్నుల విభాగం 3, ప్రజారోగ్య, సానిటేషన్ విభాగం 6, నీటి సరఫరా విభాగం 3, హర్టికల్టర్ విభాగం 1గా ఫిర్యాదులో వివరాలు అధికారులు తెలిపారు. ముఖ్యంగా నగరంలో కొన్ని ప్రభుత్వ స్థలాలకు ఇంటి నెంబర్లు ఇవ్వడం, భవన నిర్మాణాల విషయంలో బల్దియా సిబ్బందితో కుమ్మక్కై బల్దియా నుండి తీసుకొనే పర్మిషన్లు పక్కనపెట్టి అనాధికారికంగా నిర్మాణాలు చేపడుతున్న బల్దియా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించేడే కాకుండా పన్నుల విభాగంలో కమర్షియల్, నాన్ కమర్షియల్ ట్యాక్సుల విషయంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తినా అధికారులు స్పందించకపోవడం, అంతేగాక సదరు బాదితులు ప్రజావాణిలో ఈ అక్రమ నిర్మాణాలపై ఎన్ని సార్లు వినతులు ఇచ్చినప్పటికి చర్యలు తీసుకోక పోవడంపై ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా బల్దియా అధికారులీను పక్క దోవ పట్టిస్తూ కొంత మంది క్రింది స్థాయి సిబ్బంది స్థానిక నాయకులతో కలిసి అక్రమ నిర్మాణాలలో చేతివాటం వలన బల్దియా ఆధాయానికి భారీ గండి పడుతుందనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. ఏదేమైనప్పటికి ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులకు పరిష్కారాలు త్వరగా చూపి వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇలు కృష్ణరావు, ప్రవీణ్‌చంద్ర, సీఎంహెచ్‌వో డా.రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, సెక్రటరి విజయలక్ష్మి, జియాలజీస్టు మాధవరెడ్డి, డిప్యూటి కమీషనర్ జోనా, ఎంహెచ్‌వో డా.జ్ఞానేశ్వర్,అధికారులు పాల్గొన్నారు.

## పద్మశాలి సమ్మిట్‌లో పాల్గొన్న మేయర్ దంపతులు

**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:**

గ్లోబల్ పద్మశాలి అసోసియేషన్ ఆధ్వర్యంలో 2 రోజుల పాటు దుబాయిలో నిర్వహిచంఇన గ్లోబల్ పద్మశాలి సమ్మిట్‌లో గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్య సభ సభ్యురాలు గుండు సుధారాణి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమ్మిట్‌లో ఇండియా, అమెరికా, దుబాయి, కెనడా, యూకే, ఆస్ట్రేలియా దేశాలలోని పద్మశాలీలు, వరంగల్ జిల్లా అధ్యక్షులు లయన్, డాక్టర్ ఆడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సైఫ్‌ను బహిరంగంగా శిక్షించాలి

న్యాయం కోసం నిరసనచేస్తే అక్రమ అరెస్టులా

ప్రీతి మరణం వైద్య రంగానికి తలవంపులు

వరంగల్ పోలీసులు అత్యుత్సాహం దేనికి సంకేతం

మృతి చెందింది ఒక పోలీస్ అధికారి కూతురు

రాష్ట్రంలో ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోయింది

తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** కాకతీయ మెడికల్ వైద్య విధ్యార్థిని ధరావతు ప్రీతి మరణం వైద్య రంగానికి తలవంపులని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. వేధింపులకు గురైన ప్రీతి ఆత్మకు శాంతి చేకూర్చాలని భాధితున్ని భహిరంగంగా శిక్షించాలని సోమవారం ఎంజిఎం సెంటర్లో ధిష్టిబొమ్మను ధగ్ధం చేసే క్రమంలో పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఆడపిల్ల మరణానికి కారణం అయిన వాడిని కాపాడే ప్రయత్నంలో ప్రభుత్వం పోలీసులను పావులుగా వాడుకుంటుందని ఈ విషయం పోలీసు శాఖ గుర్తించుకోవాలని అన్నారు. నిరసన తెలుపుతున్న ఎస్సీ ఎస్టీ బిసి మోర్చా బిజెపి శ్రేణులను ఉగ్రవాధుల మిధిరిగా అక్రమంగా అరెస్టు చేసి జిల్లా దాటించడం హేయమైన చర్య అన్నారు. ప్రీతిని నింధితుడు కావాలనే వేధింపులకు గురి చేశాడని పోలీసుల విచారణలో తేలడంతో ఇంకాఎందుకు నిందుతున్ని శిక్షించడంలో కాలయాపన జరుగుతుందో రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బిసి విధ్యార్థిలోకం ఆలోచించాలని అన్నారు. నింధితుడు కావాలనే వేధించినట్లు వాట్సాప్ చాట్‌ద్వారా తెలిసిందని విధ్యార్థిని కూడా తనను ఎందుకు వేధిస్తున్నావని మెస్సేజ్‌లో అదిగిందని తన తప్పు ఉంటే పై అధికారులకు పిర్యాదు చేయమని సూచించినట్లు ప్రీతి మానసికంగా ఇబ్బంది పడి సక్సీనైల్ అనే ఇంజక్షన్ తీసుకున్నదని, ప్రీతి ఆత్మహత్యా యత్నానికి సైఫ్ వేధింపులే కారణమని ప్రాధమిక విచారణలో తేలిందని పోలీసులే నిర్థారణ చేశారని అన్నారు. అమ్మాయి తండ్రి ఒక పోలీస్ అధికారి ప్రతి పోలీస్ ఆఫీసర్ ఓ తండ్రి స్థానంలో ఉండి ఆలోచించాలని అప్పుడే అమ్మాయికి న్యాయం జరుగుతుందని లేకుంటే అమ్మాయిలు ఉన్నత చదువులు చదవాలంటే భయభ్రాంతులకు గురి అయ్యే పరిస్థితులు ఏర్పడుతాయని హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో నగరంలోని ఆడపిల్లలపై జరుగుతున్న హత్యాచారాలు ప్రభుత్వం, ప్రభుత్వ అధికారుల వైఫల్యాలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, సముద్రాల పరమేశ్వర్, ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, ఆడెపు వెంకటేశ్వర్లు, భైరి శ్యాం సుంధర్, గోక వెంకటేశ్వర్లు, మార్టిన్ లూతర్, కొత్తపెల్లి రాజేశ్, మల్లాడి తిరుపతి రెడ్డి, లాలూ నాయక్, ఒంటెల ప్రసాద్, మహిళ నాయకురాల్లు బండి సుజాత, మండారి కళ్యాణి, సింగారపు సుజాత, సూత్రపు సరిత తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులు అధికార పార్టీ పిరికి పంద చర్య

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పోరేటర్ గురుమూర్తి శివ కుమార్



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** మెడికో విధ్యార్థిని ప్రీతి మరణానికి కారనమైన వారిని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని కెంఎసి వద్ద నిరసన చేసిన ఎబివిపి విధ్యార్థులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ హత్య చేసుకోడానికి కారణమైన సైఫ్‌ను వెంటనే శక్షించాలని క్రమంలో ఎబివిపి విధ్యార్తులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రీతి మానసికంగా ఇబ్బంది పడి సక్సీనైల్ అనే ఇంజక్షన్ తీసుకున్నదని, ప్రీతి ఆత్మహత్యా యత్నానికి సైఫ్ వేధింపులే కారణమని ప్రాధమిక విచారణలో తేలిందని పోలీసులే నిర్థారణ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి బిజెవైఎం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్యాం సుంధర్, బిజెపి సీనియర్ నాయకులు దాసరి రాజు, పోతరాజు ప్రభాకర్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కను దత్తతగా తీసుకుని తోభుట్టువుగా ప్రేమించాలి

కమలాపూర్ ఎంపిడివో పల్లవి



**కమలాపూర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** ఒక్కొక్కంరూ ఒక మొక్కనూ దత్తత తీసుకుని ఒక కుటుంబ సభ్యులుగా పెంచుకోవాలని కమలాపూర్ ఎంపిడివో పల్లవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పల్లవి అధ్యక్షతన మండల కేంద్రంలోని ఎంజిపి పాఠశాలను పర్యటించిన క్రమంలో చదువుతున్న విధ్యార్థిని విధ్యార్థులు అందరూ నాటిన మొక్కలను ప్రతి ఒక్కరూ దత్తత తీసుకుని పరిరక్షించాలని కోరారు. దత్తత తీసుకున్న మొక్కలను ప్రతి ఒక్కరూ తోభుట్టువులా చూసుకోవాలని ప్రతి ఒక్క మొక్క యందు మీ పేరు ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఇలా చేసి చెట్లను కాపాడిన వారికి పర్యావరణ పరిరక్షణ దినం రోజున సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని సూచించారు.

## ర్యాగింగ్ రాక్షసున్ని వెంటనే ఉరి తీయాలి

యస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేశ్ నాయక్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** కాకతీయ మెడికల్ వైద్య విధ్యార్థిని ధరావతు ప్రీతి మరణంకు కారణం అయిన సైఫ్‌ను వెంటనే ఉరి తీయాలని యస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేశ్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో విధ్యార్థుల ఆద్వర్యంలో నిర్వహించిన ధర్నాకు ఆయన ముఖ్య అతిదిగా పాల్గొనా మాట్లాడుతూ వేదింపులకు పాల్పడుతున్న విషయంలో పోలీసులకు కళశాల అద్యాసకులకు సమాచారం ఇచ్చినా ఎవరూ స్పందించక పోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్మ చేసుకుందని అన్నారు. నింధితుడు కావాలనే వేధించినట్లు వాట్సాప్ చాట్‌ద్వారా తెలిసిందని విధ్యార్థిని కూడా తనను ఎందుకు వేధిస్తున్నావని మెస్సేజ్‌లో అదిగిందని తన తప్పుఉంటే పై అధికారులకు పిర్యాదు చేయమని సూచించినట్లు ప్రీతి మానసికంగా ఇబ్బంది పడి సక్సీనైల్ అనే ఇంజక్షన్ తీసుకున్నదని, ప్రీతి ఆత్మహత్యా యత్నానికి సైఫ్ వేధింపులే కారణమని ప్రాధమిక విచారణలో తేలిందని పోలీసులే నిర్థారణ చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల ద్వంద్వ వైఖరితోనే విధ్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఫస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా సిట్టంగ్ జడ్జితో విచారణ జరిపి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేసియా చెల్లించి ఒక్కరికి ప్రభుత్వ ఉధ్యోగం ఇవ్వాలని కళాశాల హెచవోడిని ప్రిన్సిపాల్‌ను వెంటనే విధులనుండి తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, పవణ్ కుమార్, కళాశాల విధ్యార్థులు తపాల్గొన్నారు.

## విధ్యతోపాటు మానసిక ఉల్లాసం అవసరం

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మయూరి



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** విధ్యార్థినిలు కష్టపడి ఇష్టంగా చదవడానికి కృషి చేయాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మయూరి అన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విధ్యార్థినిలు సోమవారం కాకతీయ వనవిహార్‌ను సంధర్శించారు. ఈ సంధర్బంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మయూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ ఆద్వర్యంలో ప్రతి ఏటా వన దర్శిని ప్రోగ్రాంను నిర్వహిస్తుందని ఇందులో బాగంగా ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల నుండి సమారు వంద మంది విధ్యార్థినిలు వనవిహార్‌ను సంధర్శించడం జరిగిందని తెలిపారు. వారకి బుక్స్ పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. చిల్డ్రన్ పార్క్ ఫారెస్ట్‌లో ఉన్న ప్రతి వృక్షంను చెట్లను ఓపెన్ జిమ్‌ల గురించి వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వనవిహార్ రేంజ్ ఆఫీసర్ పాఠశాల అధ్యాపకులు విధ్యార్థినిలు పాల్గొన్నారు.

## క్విజ్‌పోటీల్లో మోడల్ స్కూల్ విజయకేతనం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ వింధ్యార్థులు విజయ కేతనం ఎగుర వేశారు. సోమవారం మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సపాల్ బండి కుమార్ ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ కాకతీయ విశ్వ విధ్యాలయం ఆధ్వర్యంలో కాకతీయ సైన్స్ దినోత్సవం పురష్కరించకుని ఏర్పాటు చేసిన క్విజ్‌పోటీల్లో పాల్గొని పదవ తరగతి విధ్యార్థులు రమ్య, శశాంక్, ప్రధమ బహుమతి, పోస్టర్ మేకింగ్‌లో ఎనిమిదో తరగతి విధ్యార్థులు బన్నీ, కన్సోలేషన్ బహుమతి పొందారని తెలిపారు. ఈ సంధర్బంగా పాఠశాల అధ్యాపకులను ప్రిన్సిపాల్ బండి కుమార్ అభినందించారు.



## ఉచిత నట్టల మందులు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు



**హసన్‌పర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం ఉచితంగా గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు అన్నారు. సోమవారం 55వ డివిజన్‌లోని భీమారంలో 3320 గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమానకి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్బం ఆయన మాట్లాడుతూ ఈ డివిజన్ పరిసర ప్రాంతంలో పశువులు అధికంగా ఉన్నందున అంధుబాటులో పశువుల ధవాఖాన లేనికారణంచే వైద్య బృంధం ఆద్వర్యంలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగట్టు గుట్ట ఆలయ చైర్మన్ చింతల లక్ష్మన్, గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు గ్రామ రైతు బంధు సమితి కన్వీనర్ చింతల రమేశ్, డివిజన్ ఉపాధ్యాక్షులు రాయకుంటి సుధాకర్, గ్రామ పార్టీ ఉపాధ్యాక్షులు కడారి రాజు, గ్రామ జనరల్ సెక్రెటరి నాతి సమ్మయ్య, జక్కుల పరశరాములు, జక్కుల శాంతన్, జక్కుల రాజు, విఎల్‌వో బింగి సురేశ్, ఎల్ఎస్ఎ నబి రాహుల్, సాధిక్ గొర్ల కాపరులు తదితర సిబ్బింది పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ చేయూత

**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 27:** మండల కేంద్రంలోని ధామెర గ్రామంలో ఇటీవల మరణించిన కడారి పోచయ్య కుటుంబంకు చేయూతగా నిలిచింది. సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాతూరి ప్రభాకర్ గ్రామ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపి బియ్యం దినసరి సరుకులు అందించారు, ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ పోచయ్య కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేశాడని ఆయన పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్ల రవిందర్ రెడ్డి, గ్రామపార్టీ ఉపాధ్యక్షులు రాజు, కడారి రాజేందర్, మద్దే రాములు, మంతుర్తి రవి, గ్రామ ప్రచార కార్యదర్శి కడారి సుధీర్, యూత్ లీడర్ కడారి బక్రీద్, కడారి బిక్షపతి, బొక్కలపాటి రాజు, కొక్కు రమేశ్, కడారి బాల ఎల్లయ్య, గొర్రె ప్రభాకర్, గొర్రె మహెందర్, కడారి ఎల్లరాజు, పర్లపల్లి రాజు, గంగారపు రవి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రికేటీఆర్



చిల్పూర్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త : చిల్పూరు మండలంలోని రాజవరం కస్తూర్బాగాంధీ విద్యాలయానికి రూ.83లక్షల వ్యయంతో విడుదలైన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఐటీశాఖ మంత్రివర్యులు, బీఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను ఉరితీయాలి

**-బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమ్మాయిలకు భద్రత లేదు**

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర**



స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త : బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమ్మాయిలకు భద్రత లేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర విమర్శించారు. సోమవారం ఇందిర మాట్లాడుతూ డాక్టర్ చదువు చదివి ప్రజలకు సేవచేయాలనే గొప్పసంకల్పంతో కుగ్రామం నుంచి వచ్చిన గిరిజన అమ్మాయిని సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడితే సీఎం కేసీఆర్ ఎంఐఎంకు భయపడి సానుభూతి తెలుపడం లేదన్నారు. సైఫ్ ఎంతగా వేధిస్తే ప్రీతి ఆత్మహత్యకు సిద్దపడి ఉంటుందన్నారు. దీనికి ప్రధాన కారకులైన సైఫ్ అలాగే కళాశాల యాజమాన్యంపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ప్రీతిని వేధజంపులకు గురిచేస్తున్నాడని ఆమె తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యానికి పలు మార్లు తెలిపినా పట్టించుకోకపోవడం వల్లనే ఈరోజు ఆమె ప్రాణాలు పోవడానికి ప్రధాన కారణమన్నారు. ప్రీతి ప్రాణం ఎప్పుడు పోయిందోకూడా చెప్పకుండా కేటీఆర్ ప్రోగ్రాం ఉందని వరంగల్ ఆస్పత్రి నుంచి హైదరాబాద్‌కు తరలించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇకనుంచి ప్రతీ కళాశాలలో ర్యాగింగ్ లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను బహిరంగంగా ఉరితీయాలని కెఎంసీ కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్‌చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రీతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ 50లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్‌చేశారు.

## ప్రీతీ కుటుంబానికి న్యాయం చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

జనగామ, ఫిబ్రవరి 27ప్రభాతవార్త : ప్రీతీ కుటుంబానికి న్యాయంచేయాలని డిమాండ్‌చేస్తూ జనగామలోని కలెక్టరేట్‌ను ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం ముట్టడించారు. ఈసందర్భంగా వరంగల్ విభాగ్ కన్వీనర్ చింతకింది సంతోష్ మాట్లాడుతూ కాలేజీ మెడికల్ యూనివర్సిటీలో ప్రీతీ ఆత్మహత్య చేసుకుని చనిపోవడానికి గల కారకులైనటువంటి సైఫ్‌ను కఠినంగా శించాలని డిమాండ్ చేస్తుందన్నారు. ఈఘటనపై హైకోర్టు సిట్టింగ్‌జడ్జితో పూర్తి విచారణ జరిపించాలన్నారు. ఎలాంటి విచారణ చేయకుండా సైఫ్‌ను వదిలేయడానికి గల కారణం హెచ్‌వోడి చెప్పాలని, ఇక ఆత్మహత్యకు యూనివర్సిటీ అధికారులు, హెచ్‌వోడి నైతిక బాధనయత వహించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనియెడల రాబోయే రోజుల్లోపెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలోజనగామ జిల్లా కన్వీనర్ ఉల్లెంగుల రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట హృతిక్‌సాయి, పొన్నాల రమేష్, అరవింద్, కారుపోతుల నరేష్, నవీన్, నరేష్, శివ పాల్గొన్నారు.

## రవికుటుంబానికి క్వింటాల్ బియ్యం అందచేసిన ఎంపీటీసీ నర్సయ్య

లింగాలఘణపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మండలంలోని నేలపోగుల గ్రామంలో ఇటీవల మృతిచెందిన గొడిశాల రవి కుటుంబాన్ని నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య పరామర్శించారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి ఆర్థికసాయంగా క్వింటాల్ బియ్యంను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, వార్డుసభ్యులు గుగ్గిళ్ల యాకలక్ష్మి, అబ్బసాయిలు, జిల్లా ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, సీనియర్‌నాయకులు ఆకుల సత్తయ్య, మైల్ల ఉప్పలయ్య, బండిసోమయ్య, గొల్లకొమురయ్య, గుగ్గిళ్ల అబాసాయిలు, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా క్రీడాకారులకు భోజన వసతి కల్పన



నల్లబెల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త మండల కేంద్రంలో సోమవారం ప్రారంభమైన మహిళా క్రీడోత్సవాల్లో భాగంగా వచ్చే మహిళలకు, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి దంపతులు తన సొంత ఖర్చులతో భోజన వసతి కల్పించారు. క్రీడాకారులతోపాటు క్రీడలను తిలకించడానికి వచ్చిన మహిళలు సుమారు 1500 మందికి మథర్ థెరిస్సా మహిళా సమాఖ్య భవన ప్రాంగణంలో భోజన వసతి ఏర్పాటు చేయగా వారికి స్వయంగా పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి ఉడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్‌లు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఊట్కురి భాగ్యలక్ష్మి, ఏపిఎం సునిత, వివిధ సంఘాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



## మంత్రి కేటీఆర్‌కు స్వాగతంపలికిన గుడివంశీధర్‌రెడ్డి



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : వేలేరు మండలం షోడషపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన అనంతరం ఏర్పాటు చేసిన రైతు కృతజ్ఞత సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఐటీశాఖ మంత్రి వర్యులు కేటీ.రామారావును హెలిప్యాడ్ వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకులు, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి పుష్పగుచ్చం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం వారితోపాటు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాలను వివిధ కోణాలలో పదునుపెట్టాలి

**- సీజేఐటీ కళాశాల డైరెక్టర్ టి.ఆగస్టీన్‌రెడ్డి**



జనగామ రూరల్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త : విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాలను వివిధ కోణాలలో పదునుపెట్టాలని ఇది వారి ప్రతి భను ప్రదర్శించడానికి ఇది వేదిక అని సీజేఐటీ కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి సూచించారు. జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి కళాశాలలో విద్యార్థులు తమ (ఎస్ఎసి) స్టూడెంట్ అక్టివిటి క్లబ్ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాలను వివిధ కోణాలలో పదునుపెట్టాలని ఇది వారి ప్రతిభను ప్రదర్శించడానికి ఇది వేదిక అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మానసిక సమతుల్యానికి ఉల్లాసానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ప్రతీ బీటెక్, డిప్లమో విద్యార్థి ఇందులో పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కోర్‌కమిటీ అధ్యాపకులు విద్యార్థి కన్వీనర్లు, జేవియర్, శ్రేష్టలతోపాటు కళాశాల విద్యార్థులందరూ పాల్గొన్నారు. ఎస్ఏసిలో గల వివిధ రకాల డాన్స్, సాంగ్స్, ఫన్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, స్పోర్ట్స్, ఎంటర్‌ప్యూనర్, సమాజసేవ కార్యక్రమాల ప్రణాళికను, ప్రధాన ఉద్దేశాలను విద్యార్థులతో పంచుకున్నారు.

## పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి



జఫర్‌గడ్, ఫిబ్రవరి 27ప్రభాతవార్త : గ్రామపం చాయతీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12నుంచి 28వరకు పాలకుర్తి నుంచి పట్నం వరకు పాదయాత్ర కొనసాగుతుందని, పాదయాత్ర ముగింపు సభను ఈనెల 28న ఇందిరపార్కు హైదరాబాద్‌లో ఉంటుందని ఈ సభకు గ్రామపంచాయతీ సిబ్బంది అందరు తరలిరావాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు కోరారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి యాతం సమ్మయ్య అధ్యక్షత వహించగా రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నల్లతీగల శ్రీనివాస్, సిద్దం సోమయ్య, కుల్ల రామచంద్రం, కుమార్‌తోపాటు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.




## మండల అద్యక్షుల నియామకం

భూపాలపల్లిరూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త





వైఎస్సార్ టీపీ రాష్ట్ర అద్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు మహాదేవ్పూర్, మహాముత్తారం మండల అద్యక్షులను నియమించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ తెలిపారు. మహాదేవ్పూర్ మండల అద్యక్షుడుగా చేకుర్తి శేఖర్, మహాముత్తారం మండల అద్యక్షుడుగా జాడీ సుదర్శన్‌ను నియమించినట్లు వెల్లడించారు. పార్టీ బలోపేతంలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాల్లో కమీటీలను వేయటం జరుగుతుందని అప్పం కిషన్ తెలిపారు.

## మెడికో విద్యార్థి మృతి కారకులను శిక్షించాలి

మహాముత్తారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



గత ఐదు రోజుల క్రితం సీనీయర్ల ర్యాగింగ్‌కు తట్టుకోలేక బలవన్మరణానికి పాల్పడిన మెడికో విద్యార్థిని డాక్టర్ ధారావత్ ప్రీతి మరణానికి కారకులైన వారిని తక్షణమే ఉరి తీయాలని కాంగ్రెస్ పార్టీ మహాముత్తారం మువజన నాయకులు పక్కల రాజబాబు సోమవారం డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే విద్యార్థినీలకు, మహిళలకు రక్షణ లేకుండా పోతుందని మండిపడ్డారు. వారితో పాటు సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జాడీ రాజయ్య, ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, యూత్ నాయకులు శ్రీపతి శ్రీనివాస్, పంగ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి మృతికి నిరసనగా పాఠశాల బంద్

మహాముత్తారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

వరంగల్ కెయంసీలో గిరిజన విద్యార్థి అయిన ధారావత్ ప్రీతి సీనీయర్ల ర్యాగింగ్ వేధింపులతో బలైనోయింది. గిరిజన విద్యార్థి మృతికి నిరసనగా మహాముత్తారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలని మూసి వేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రూబీన్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయునికి వినతి సమర్పించారు. ఈకార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం మహాముత్తారం మండల అధ్యక్షులు దేవ్ సింగ్ నాయక్, ప్రశాంత్, గోపి నాయక్, ఎలీషా నాయక్ పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

మల్హార్‌రావు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మండలంలోని వల్లెంకుంట గ్రామంలో సోమవారం ప్రారంభించారు. గ్రామంలోని 18సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శనిగరం రమేష్, జడ్పీటీసీ ఐత కోమల, ఎంపిడిఓ నరసింహామూర్తి, ఇంచార్జ్ వైద్యాధికారి, అప్తాలజీస్టులు, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రీతి మరణానికి కారణమైన నిందితున్ని కఠినంగా శిక్షించాలి

**-బంజార సేవా సంఘం**

**ఆధ్వర్యంలో కొవ్వత్తుల ర్యాలీ**

కాటారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త




డాక్టర్ దారావతన ప్రీతి మరణానికి కారణమైన దోషులందరిని కఠినంగా శిక్షించాలని బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలో సోమవారం రాత్రి కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రీతి మరణానికి కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈసంఘటనను ముక్త కంఠంగా ఖండిసుత్న్నట్లు ప్రకటించారు. బాలికలపై అనేక రకాలైనటువంటి అరాచకాలను చూస్తున్నామన్నారు. మంచి ఉజ్వల భవిష్యత్ ఉన్న డాక్టర్ మనకు దూరం కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడున్నటువంటి డాక్టర్‌లు ప్రీతిపై చేసిన ఆకృత్యాల వల్ల భరించలేక తనువు చాలించిందన్నారు. సమాజంలో ప్రస్తుతం విద్యార్థినీలను చదివించాలంటే ఎంతో భయందోళనకు గురౌతున్నారని అన్నారు. కావున ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి బాలికలకు రక్షణ కల్పించాలన్నారు.ఇలాంటి ఘటనలు మరోమారు పునరావృతం కాకుండా ఉండాలంటే ఈ ఆకృత్యానికి పాల్పడ్డారో వారిని వెంటనే శిక్షించి దోషులకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బంజార సేవా సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, భోజ్యా నాయక్, డిటిఎఫ్ గౌరవ అధ్యక్షుడు జనగామ కరుణాకర్ రావు, టిటిసి రాష్ట్ర ఆర్గనైజర్ కె.మోహన్, జంగ సమ్మయ్య, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాము నాయక్, ఆర్‌యుపిపి మండల అధ్యక్షులు ఆలోత్ ప్రతాప్, జగన్ నాయక్, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, దేవ్ నాయక్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రీతి నాయక్ మృతికి కారణమైన నిందితున్ని ఉరి తీయాలి

**-గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర శ్రీకాంత్ నాయక్**

**-కాటారం కూడలిలలో గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన**

కాటారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



వరంగల్ కెఎంసీ మెడికల్ కాలేజీ విద్యార్థిని డాక్టర్ దారవత్ ప్రీతి నాయక్‌ను సీనియర్ విద్యార్థి ర్యాగింగ్ కారణంగా మరణించగా సోమవారం కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకోను నిర్వహించారు. ఈసందర్భంగి గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ..ప్రీతి నాయక్ మరణానికి కారకుడైన నిందితున్ని వెంటనే ఉరి తీయాలని అన్నారు. ఒక నిరుపేద కుటుంబం, ఒక గిరిజన జాతి నుండి ఎంతో కష్టపడి చదువుకుని సంపాదింఇచుకున్న డాక్టర్ సీటును ఆదిలోనే తుంచేసిన నేరస్థుడు సైఫ్‌ను ఉరి తీయడం సరైన మార్గమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. వారి కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా 10లక్షలతో న్యాయం చేయలేమని అన్నారు. ఈమేరకు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంఆబనికి సరైన న్యాయం చేయాలని కోరారు. ఈధర్నా, రాస్తారోకోలో శ్రీకాంత్ నాయక్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కడారి విక్రమ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ఇంచార్జ్ రుబిన్ నాయక్, హట్కర్ దేవ్‌సింగ్, ప్రశాంత్, గోపి, అలోత్ ఎలీషా, చందు, తరుణ్, అజయన, సిద్ధార్ధ్, రవితేజ, వంశీ, ప్రేమ్ కుమార్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ తీర్మాణం మేరకే ఇసుక క్వారీలో పనులు

**ఆదివాసీల పేరుతో రాజకీయం చేయడం తగదు**

**ఆదివాసీ సేవా సంఘం ఉపాధ్యక్షుడు ముంజం శంకర్**

మల్హార్‌రావు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం, చిన్న ఓదాల ఇసుక క్వారీలో కట్టు పరద, ఇసుక నేర్పు తదితర పనులను మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపిటీసీ వార్డు సభ్యుల తీర్మాణం మేరకే వార్డుల వారీగా ఒక్కోరోజు పనులు చేస్తున్నట్లు ఆదివాసీ సేవా సంఘం ఉపాధ్యక్షులు ముంజం శంకర్ తెలిపారు. సోమవారం మల్లారం గ్రామంలో విలేకరుల ఎదుట వారు మాట్లాడుతూ..పంచాయతీ పరిధిలోని మల్లారం, రావులపల్లిలో ఆదివాసీ గిరిజనులు ఉన్నారని అన్నారు. పూర్తిగా కూలీ పనులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నామని ఒకరోజు అదనంగా పని కల్పించాలని రావులపల్లి వాసులు చేసిన విజ్ఞప్తి మేరకు ఒకరోజు అదనంగా పని కల్పించి సమన్యాయం చేయడం జరిగిందన్నారు. కాగా ఇటీవల మల్లారం గ్రామంలో మరో క్వారీ ఏర్పాటు జరుగగా వార్డుల వారీగా పనులు చేయాల్సి ఉండగా రావులపల్లి ఆదివాసీలకు మాత్రమే ఇసుక క్వారీలో ఉపాధి అవకాశం ఇవ్వాలని ఆదివాసీలకు అన్యాయం జరుగుతోందని కొందరు వ్యక్తులు స్వార్థం కోసం రావులపల్లి కూలీలను తప్పుదోవ పట్టించి తప్పుడు ప్రకటనలు చేయడం సరికాదన్నారు. ఒక్క రావులపల్లిలోనే కాకుండా మల్లారం గ్రామంలో కూడా ఆదివాసీలు ఉన్నారన్న విషయాన్ని తెలుసుకోవాలని కోరాఉ. ఆదివాసీల పేరుతో రాజకీయం చేస్తూ ఆదివాసీల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. ఈకార్యక్రమంలో మల్లారం నాయకపోడు సేవా సంఘం అధ్యక్షుడు చేద మహేష్, గౌరవ అధ్యక్షుడు చింతల సదయ్య, చింతల మల్లేష్, చేద రాజు, చేద రామయ్య, గొట్టం హనుమంతు, రాజసమ్మయ్య, కొత్తపల్లి చంద్రయ్య, చింతల సమ్మయ్య ఇతర ఆదివాసీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి జోడో యాత్రను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి భూపాలపల్లి నియోజక వర్గంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర చేపడుతున్నందున వేలాది తరలివచ్చి విజయవంతం చేయాలని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు నాయకులు, కార్యకర్తలను కోరారు. పట్టణంలో సోమవారం డీసీసీ అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పీసీసీ మెంబర్ చల్లూరి మధుతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం ఉదయం 7 గంటలకు కేటికే 5వ గని వద్ద నిర్వహించే గేట్ మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడటం జరుగుతుందని వెల్లడించారు. కాసీంపల్లి నుండి యాత్ర ప్రారంభమై సెగ్గెంపల్లి, జంగేడు, రాంనగర్, ఎల్‌బినగర్, లక్ష్మీనగర్, రాజీవ్‌గాంధీ



విగ్రహం వరకు సాగుతుందని, అంబేద్కర్ సెంటర్ వద్ద సాయంత్రం 7 గంటలకు పబ్లిక్ కార్నర్ మీటింగ్ నిర్వహిస్తున్నందున అధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు అంబాల శ్రీనివాస్, బుర్ర కోంరయ్య, రాంనేని రవీందర్, ఆకుల మహేందర్, రజనీకాంత్, తోట రంజిత్, పృద్వీ, చరణ్, కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు మరో విధార్థిని బలి

## బీటెక్ విద్యార్థిని రక్షిత ఆత్మహత్య

*భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

ఓ యువకుడి వేదింపులు తట్టుకోలేక ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత ఆత్మహత్య చేసుకుంది. ప్రేమికుడితో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావటంతో రక్షితి అనే విద్యార్థిని మనస్థాపంకుతో వరంగల్‌లోని తన బందువుల ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మెడికల్ విద్యార్థిని ప్రీతి సంఘటన మరవకముందే మరో సంఘటన ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరగటం నిరసనలకు దారి తీస్తున్నది. భూపాలపల్లి పట్టణం కారల్‌మార్క్స్ కాలనీకి చెందిన శంకారాచారి, రమ దంపతుల కూతురు రక్షిత నర్సంపేటలోని జయముఖి ఇంజనీరింగ్ కాలేజిలో ఈసీఈ మూడవ సంవత్సరం చదువుతున్నది. సోషల్ మీడియాలో తన ప్రియుడితో దిగిన ఫోటోలు వైరల్ కావటంతో నాలుగు రోజుల క్రితం ఇంట్లో నుండి రక్షిత వెల్లిపోయింది అని తల్లిదండ్రులు ఈనెల 22న భూపాలపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రక్షిత ఆచూకీ కోసం వెదకగా చెన్నైలో లభించటంతో ఆమెను రప్పించి కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించారు. కాగా రక్షిత రెండు రోజుల క్రితం వరంగల్‌లోని బందువుల ఇంటికి వెళ్లగా సరదాగా తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావటంతో రక్షిత ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లిదండ్రులు వెల్లడించారు. భీద కుటుంబంకు చెందిన శంకరాచారి దంపతులు రక్షితను అల్లారుముద్దుగా పెంచగా ఇటువంటి సంఘటన జరగటం పట్ల కాలనీ వాసులు దిగ్భాంతి వ్యక్తం చేస్తున్నారు. కాగా సోమవారం ఎంజిఎంలో పోస్టుమార్గం నిర్వహించిన అనంతరం రక్షత పార్థివ దేహంను కారల్‌మార్క్స్ కాలనీకి తీసుకురాగా వందలాది మంది కాలనీవాసులు వచ్చి బోరున విలపించారు. వేదింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కాలనీవాసులు కోరుతున్నారు. రక్షిత అంత్యక్రియలు సోమవారం సాయంత్రం భూపాలపల్లి పట్టణంలో జరిగాయి. ఈ మేరకు రక్షితను సోషల్ మీడియా వేదికగా వేదింపులకు గురి చేసిన ఇద్దరు యువకులపై మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జీవోనెంబర్ 58 అమలు చేయాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

పేదలందరికి ఉచితంగా ఇంటి స్థలాలు అందజేయాలని, జీవో నెంబర్ 58 అమలు చేయాలని ప్రజా సంఘాల ఆద్వర్యంలో సోమవారం కలెక్టర్ భవేశ్‌మిశ్రాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 58, 59 ప్రకారం ఇంటి స్థలాల మంజూరు కోసం ధరఖాస్తులు స్వీకరించి నేటి వరకు పెండింగ్‌లో పెట్టారని అన్నారు. ఈనెల 23న తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 59 ప్రకారం ధరఖాస్తు చేసుకున్న వారందరికి ఇంటి పట్టాలు ఇవ్వాలని సర్క్యులర్ జారీ చేసిందని, కానీ జీవో నెంబర్ 58 ప్రకారం ధరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా పట్టాలు మంజూరు విషయం విస్మరించటం దారుణమన్నారు. భూపాలపల్లి పట్టణంలో గుడిసెలు వేసుకున్న వారికి జీవో నెంబర్ 58 ప్రకారం పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా అధ్యక్షుడు కంపేటి రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పూలం రాజేందర్, డివైఎఫ్ఐ నాయకులు ఆత్కూరి శ్రీకాంత్, శ్రీధర్, రాజు, వంగాల విజయలక్ష్మి, తోట శ్రావణ్, రవికుమార్, శ్రీనివాస్, దేవేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని వేశాలపల్లి 11వ వార్డులో సోమవారం కంటి వెలుగు శిభిరంను ప్రారంభించారు. అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అడిగి తెలుసుకున్నారు. సైడు కాల్వల నిర్మాణం కోసం నిధులను విడుదల చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వేశాలపల్లి నుండి పుల్లూరిరామయ్యపల్లి వరకు చెరువు కట్టపై గ్రావెల్ రోడ్డుకు తక్షణమే నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, కౌన్సిలర్ బానోతు రజితజుమ్మలాల్, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, వార్డు అద్యక్షుడు కుమార్, ఉపాద్యక్షుడు మోతే రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి వార్డు కౌన్సిలర్ బహిష్కరణ

*భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

భూపాలపల్లి అర్బన్ పరిధిలోని బిఆర్ఎస్ 15వ వార్డు కౌన్సిలర్ నాగవెల్లి సరళ, భర్త రాజలింగమూర్తిలను పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నందున, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నందున పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ వెల్లడించారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబుతో కలసి మాట్లాడుతూ బిఆర్ఎస్‌కు చెందిన సరళ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఆరోపణల మేరకు పార్టీలో చర్చించిన అనంతరం భూపాలపల్లి ఎంఎల్‌ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నుండి బహిస్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అర్హులకు మాత్రమే డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ

*భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించటం జరుగుతుందని, ప్రభుత్వ నిభంనదల ప్రకారం ఎంపిక చేయటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కొంత మంది డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు సాకుగా చూపుతూ అమాయక ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దళారులతో ప్రభుత్వానికి ఎటువంటి సంబందం లేదని, వారిని నమ్మి మోసపోరాదని పేర్కొన్నారు. ఎవరైనా డబ్బులు అడిగినా, మోసం చేసినా పిర్యాదు చేయాలని కోరారు.

# ఎస్ఆర్ డిజిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

*భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అప్పర్ కిండర్ గార్డెన్ పూర్తి చేసిన చిన్నారులకు కాన్వికేషన్ పట్టాలను పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి సంజయ్‌కుమార్ అందజేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల మద్యలో ఆనందభరితమైన వాతావరణంలో కాన్వికేషన్ పట్టాలను అందుకోవటం జరిగిందని అన్నారు. పాఠశాల ఆవరణలో కన్నుల పండవగా నిర్వహించారు.

# సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి

*భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*



పోలీస్ స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంకు వచ్చిన 14 పిర్యాదులను స్వీకరించి, వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# కంటి వెలుగు శిబిరంను ప్రారంభించిన ఎస్పీ

*భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

జిల్లా అర్మ్యాడ్ రిజర్వు ప్రధాన కార్యాలయంలో సోమవారం కంటి వెలుగు శిభిరంను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జే సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, ఎస్బీ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రావు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్ బండ సతీష్, సంతోష్, డాకర్లు ఉమాదేవి, భాస్యానాయక్, నర్మద, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలు తీర్చేపార్టీ కాంగ్రెస్సే: జెన్నారెడ్డి



మహబూబాబాద్ రూరల్, ,ప్రభాతవార్త: అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీయేనని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హాథ్ సే హాథ్ జోడోయాత్రలో భాగంగా మండలంలోని జంగిలిగొండ, రోటిబండ తండా, కేవులతండా గ్రామపంచాయతీలల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రజలకు ఎంతో మేలు జరిగిందని తొమ్మిదిన్నర సంవత్సరాల కేసీఆర్ పాలనలో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు నష్టం కలిగించే ధరణిపోర్టల్ రద్దుచేస్తామని, ఇల్లు నిర్మాణం కోసం రూ.5లక్షలు, రైతులకు 2లక్షల రుణమాఫీ, రైతుపండించిన పంటకు గిట్టుబాటు ధర ఇలా అనేక హామీలను అమలుచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ భూక్య ఉమ, డాక్టర్ భూక్య మురళీనాయక్, మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి,దేవరం ప్రకాశ్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు స్వర్ణలత, యాకన్న, మహేష్, రెడ్యా, మాజీ ఎంపిటిసి బాలకృష్ణ,చాంప్ల,గణేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ విధానం రద్దు కోసం పోరాటాలకు సిద్ధం కావాలి



డోర్నకల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతోపాటు నూతన పెన్షన్ విధానం రద్దుకోసం దేశవ్యాప్త ఉద్యమాలకు కార్మికులకు సిద్ధంకావాలని మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో జరిగిన సంఘం సమావేశంలో ఏర్పాటు చేసిన మజ్దూర్ యూనియన్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంబించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల కోసం నిరంతరం మజ్దూర్‌యూనియన్ పోరాటాలు చేస్తుందని ఇప్పటికే ఎన్‌పిఎస్ రద్దుకోసం దేశ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతున్నామని తెలిపారు. రాజకీయ నాయకులకేమో పెన్షన్ కల్పించిన కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు మాత్రం నూతన పెన్షన్ విధానం అమలు చేయడం ఎంటని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా అన్ని ట్రేడ్ యూనియన్లు ఎన్‌జెసిగా ఏర్పడి భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. జోనల్ అధ్యక్షుడు కల్వ శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరి అంజయ్య, చైర్మన్ నవజీవన్, శోభన్,ప్రసాద్, సత్యనారాయణ,వీరన్న, కిరణ్‌నాయక్, నాగశేషు,శ్రీనివాస్,అరుణ్‌సింగ్, భూక్య బాలాజీ,రమేష్,బాలు,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు ప్రారంభమయ్యాయి..జాగ్రత్త..:డాక్టర్ బాలునాయక్



మహబూబాబాద్, ,ప్రభాతవార్త: గత రెండు రోజుల నుండే ఎండలు దంచికొడుతున్నాయి.. ఎండతీవ్రత పెరుగడంతో జిల్లా ప్రజలు తగు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి వైద్యుడు బాలునాయక్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. వేసవిలో రోజురోజు పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో వృద్దులు, చిన్నారులు వీలైనంత వరకు బయటకు రాకుండా ఉండాలని అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ఎండతీవ్రత మరింత పెరుగనుండడంతో జిల్లా ప్రజలు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఇండ్లలోనే ఉండాలని తప్పని పరిస్థితిలో అయితే మాత్రం బయటకు రావాలని, బయటకు వస్తే తలపై టోపిగాని, దస్తిగాని, గొడుగును గాని దరించాలన్నారు. ఎక్కువశాతం మంచినీరు, మజ్జిక, నిమ్మరసం, ఒఆర్‌ఎస్, కీరదోస, బీట్‌రూట్,క్యారెట్, ద్రవపదార్థలు సేవిం చడం మంచిదని తెలిపారు. మాంసహా రాలు కాకుండా కూరగాయల భోజనాన్ని తీసుకోవాలన్నారు. అనేక కారణాల చేత వడదెబ్బ, డైయేరియా మిగతా అనా రోగ్య సమస్యలు ఎదురైనట్లైతే దగ్గరోని వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. ఉష్ణోగ్రత పెరుగుదలతో శరీరంపై ఎండతీవ్రత పడకుండా తెల్లటి దుస్తులు, కాటన్ దుస్తులు ధరించాలని జిల్లా ప్రజలకు సూచనలు చేశారు.

# ఏ ఒక్కరు రక్తహీనతతో బాధపడోద్దు




మహబూబాబాద్, ,ప్రభాతవార్త: భారతదేశంలో ఏ ఒక్కరు కూడా రక్తహీనతతో బాదపడోద్దని వివి నాగేందర్, నల్సాని ప్రభాకర్‌లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ..భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 110 మంది విద్యార్థినులకు రక్తపరీక్ష నిర్వహించి టాబ్లెట్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భారతదేశంలో ఉన్న మహిళలు, విద్యార్థినులు రక్తహీనతతో శారీరకంగా, మానసికంగా బాధ పడు తూ ఇబ్బందులకు గురవుతున్నారని వీరిని దృష్టిలో ఉంచుకొని నూజివీడు సీడ్స్ వారి సౌజన్యంతో ప్రతి ఒక్కరికి రక్తపరీక్ష నిర్వహించి ఐరెన్ పొలిసిక్ టాబ్లెట్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్క రు కూరగాయాలు, ఆకుకూరలు, బెల్లంతో తయారు చేయబడిన నువ్వుల ఉండలు, పల్లి పట్టిలు తినాలని వైద్యులు అబ్దుల్, రమ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రన్సిపల్ రాజు, వెంకటేశ్వరరావు,రత్నమాల, రామకృష్ణ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# పెన్షన్‌ల కోసం వృద్ధుల ఇబ్బందులు



**-తండాలల్లోనే పెన్షన్‌లు అందించాలి**

కురవి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త: నూతన మండలంగా ఏర్పడిన సీరోలు మండలానికి చెందిన చింతపల్లి గ్రామ శివారు తండా ప్రజలు పెన్షన్ కోసం వాగులు, వంకలు దాటి రావడం జరుగుతుందని సీరోలు మండల కాంగ్రెస్ నాయకులు రంగన్నగౌడ్ ఆరోపించారు. సోమవారం మండలంలోని చింతపల్లి గ్రామంలో పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో చింతపల్లి గ్రామశివారు 6తండాలకు చెందిన వికలాంగులు, వృద్ధులు,ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం అందించే పెన్షన్‌ను తీసుకోవడం కోసం సరైన రోడ్డు సౌకర్యం లేకుండా వాగులు దాటి పంట పొలాల మద్య నుండి రావడానికి 2,3గంటల సమయం పడుతుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతనంగా ఏర్పడిన మండలంలోని శివారు తండాలలో కూడా పెన్షన్‌లు అందేవిధంగా అధికారులు చొరవచూపి వృద్ధులకు, వికలాంగులకు సహకరించి ఆయా తండాలలోనే పెన్షన్ అందేవిధంగా చూడాలని ఆయన కోరారు. ఆయనవెంట నాయకులు హతిరాంనాయక్,రంగన్న, రవీందర్‌నాయక్, దొంతగాని వీరన్న, దారావత్ వీరన్న ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమ దిక్సూచి బియ్యాల జనార్ధన్

**మహబూబాబాద్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:**తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన ఉద్యమ దిక్సూచి ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ అని నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. సోమవారం బియ్యాల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలకంగా పనిచే స్తూ త ప్రొఫెసర్ జయశంకర్, కాళోజిలతో కలసి నిరంతరం కృషిచేసి అంతర్జాతీయ వేదికల మీద తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించడంలో కీలకపాత్ర పోషించాడన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## అంగన్‌వాడీ కేంద్రాలకు బరువుకొలిచే యంత్రాల పంపిణీ



మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలతోపాటు బాలింతలు,గర్భిణి మహిళలను రోజువారిగా బరువును తెలుసుకునే మిషన్‌లను సోమవారం మండలంలోని జంగిలిగొండ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సర్పంచ్ పంజాల యాకసాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలల్లో ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని బాలింతలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, రెండవ ఎఎన్‌ఎం లక్ష్మి,సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామివారికి పుష్పోత్సవం



కురవి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామివారి ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి ఆదివారం రాత్రి పుష్పోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఉత్సవమూర్తులను వెంచేసి గణపతి పూజ, పుణ్యాహావచనం, పుష్పాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం మేళతాళాలు, వేదమంత్రోచ్చరణల మద్య స్వామివారి,అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాలతొట్టేలో వేసి పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పలు రకాల నేతిమిఠాయిలు, పూలు,పండ్లు, పండ్లు సమర్పించి పుష్పాలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు అనిల్‌కుమార్ శర్మ, వేదపండితులు శ్రీకర్, అర్చకులు శ్రీనివాసశర్మ, విజయ్‌కుమార్‌శర్మ,పుణ్యమూర్తి, శర్మ, శివుడు, ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ బాదావత్ రామునాయక్, ధర్మకర్తలు నాగిరెడ్డి,మల్లయ్య,విజయ్ పలువురు గ్రామప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## గుడుంబా కాచినా.. విక్రయించినా కఠిన చర్యలు

మరిపెడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్త: చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన గుడుంబా కాచినా.. విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ మధువర్మ హెచ్చరించారు. సోమవారం మండలంలోని గుండెపుడి, తాళ్లఊకల్,చంప్లాతండాలలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 300లీటర్ల బెల్లంపానకం, 21లీటర్ల నాటు సారాయిని ధ్వంసం చేసి, రెండు వాహనాలను సీజ్‌చేసి అందుకు బాధ్యులైన వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్సై మధువర్మ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది సంజీవరావు, సత్యప్రసాద్,శ్రావణ్,సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భరత్‌నాయక్‌కు కరాటే చాంపియన్‌షిప్‌లో గోల్డ్‌మెడల్



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త: ఈ నెల 26న ఖమ్మంలోని కల్లూరులో నిర్వహించిన నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో భరత్‌నాయక్‌ను గోల్డ్‌మెడల్ వరించింది. కరాటేలో గోల్డ్‌మెడల్‌రావడం పట్ల మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ యం.సుధా అర్జున్‌రెడ్డి, ప్రిన్సిపల్ కోల రాందాస్, తల్లిదండ్రులు గ్లోబల్‌పీస్ అవార్డు గ్రహిత భూక్య బాలునాయక్,స్వర్ణలత, గుగులోతు వేణుగోపాల్‌నాయక్‌లు భరత్‌నాయక్‌ను అభినందించారు.

# ప్రీతి మృతికి కారకునిపై చర్య తీసుకోవాలి

నెల్లికుదురు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



గిరిజన బిడ్డ మెడికో విద్యార్థిని దారావత్ ప్రీతి మృతికి కారకులైన వారిపై తక్షణమే ప్రభుత్వం చట్టపరమైన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎంపిటీసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మండలంలోని నైనాల ఎంపిటీసి పెరు మాండ్ల గుట్టయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ....డాక్టర్ ప్రీతి మృతిపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇకనైనా పక్షపాత వైఖరిని మార్చుకుని డాక్టర్ ప్రీతి మృతిపై నిష్పక్షపాత ధర్యాప్తుకు ఆదేశించి, సత్వర న్యాయాన్ని అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. డాక్టర్ వృత్తితో ఎంతో మంది ప్రాణాలను కాపాడాల్సిన ప్రీతి మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నామన్నారు.

### నర్సింహులపేటలో.........

విద్యార్థిని ప్రీతి మృతికి కారకునిపై చర్యలు తీసుకోవాలని బాజాపా రాష్ట్రనాయకులు అన్నావజ్జల సూర్యప్రకాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ.....మెడికో విద్యార్థిని ప్రీతి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని ఈ క్రమంలో ప్రీతిది హత్యనా..? ఆత్మహత్యా అనే విషయాలపై ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు చేయాలని




డిమాండ్ చేశారు. ప్రీతితండ్రి వ్యక్తం చేసిన అనుమానాలను నివృత్తి చేయడానికి సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి ఆమె కుటుంబానికి తగిన న్యాయం చేయాలని,దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మెడికల్ విద్యార్థిని ప్రీతి మృతికి పలు ఉపాధ్యాయ సంఘాలు, ప్రజాసంఘాలు నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేయగా, ఎంఎం సికిందర్ ఆధ్వర్యంలో ప్రీతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు కృష్ణ, రాజు,లచ్చునాయక్, ఝాన్సీ, బాగ్యలక్ష్మి, బాలు, వేణు, మల్లయ్య, బాలాజీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### తొర్రూరులో.........

తొర్రూరు : ర్యాగింగ్ భూతానికి బలైన మెడికో



ప్రీతి మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ధర్మశ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు దరావత్ విమల డిమాండ్ చేశారు. సోమవారం డివిజన్‌కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. ర్యాగింగ్ భూతానికి ప్రీతి బలికావడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు కల్లుతెరువాలని నిందితులను వేగంగా విచారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల సిబ్బంది, ధర్మశ్రీ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా కోటిలింగాల జాతర ప్రారంభం

తొర్రూరు రూరల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



తొర్రూరుమండలం లోని హరి పిరాల గ్రామంలో కోటిలింగాల జాతర ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల 26నుండి 29వరకు మూడురోజుల పాటు కోటిలింగాల జాతర ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. జాతరలో భాగంగా ఆదివారం చీకటాయపాలెం నుండి దేవర పెట్టెను హరిపిరాల గ్రామానికి తీసుకొచ్చి తండు వంశస్థుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముద్దెర పోలు, బొట్టు కంకణం కార్యక్రమాలు అదేవిధంగా మంగళవారం చంద్రవట్నం వేయడం జరుగుతుందని, బుధవారం నెలవారి బోనంతో జాతర ముగుస్తుందని పూజారులు, తండు వంశస్తులు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో యాదవులు వెంకన్న, ఐలయ్య, పూజారులు తండ రామస్వామి, తండ లింగయ్య, అశోక్,యాకయ్య,లింగమూర్తి,రవి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీ నీటి మూటలేనా..

### -సంఘం డివిజన్ ప్రచార కార్యదర్శి వెంకన్న

దంతాలపల్లి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:



గత ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు రజక కులస్థులకు అనేక హామీలు ఇచ్చి మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని రజకసంఘం డివిజన్ ప్రచార కార్యదర్శి కందగట్ల వెంకన్న తెలిపారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో రజకులకు బట్టలు శుద్దిచేయడం కోసం ప్రత్యేక మిషన్‌లను మంజూరుచేయడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు కూడా మంజూరు చేయిస్తామన్నారు. చెరువు కట్టల వద్ద దోబీగాట్‌లను ఏర్పాటు చేస్తామని, ఉపాధికోసం రజకులకు బట్టలను ఇస్త్రీ చేయడం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి వాటికి సంబందించిన ఉచిత విద్యుత్‌ను అందిస్తామని అనేక హామీలుఇచ్చి ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని యెడల రానున్న రోజుల్లో రజకులు ఈ ప్రభుత్వానికి బుద్దిచెబుతారని హెచ్చరించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నర్సింహులపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలోని కొమ్ములవంచ యుపిఎస్ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవంను నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో బాగంగా తోటి విద్యార్థులకు ఒక్కరోజు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులుగా ఆకట్టుకున్నారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థిని ఉపాధ్యాయులకు భహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం రవీంద్రచారీ, పాఠశాల ఛైర్మెన్ గుండగాని లక్ష్మయ్య లతోపాటు విద్యార్థిని ఉపాధ్యాయుల్లో ఎచ్ఎంగా ప్రభంజన్, ఎంఈఓగా అభిషేక్, డిఈఓగా అరుణ్ కుమార్, రమేష్,శ్రీను, స్వరూప, రమేష్, మహేందర్, రవి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## బీడు భూములను పొలాలుగా మార్చిన ఘనత కేసిఆర్‌దే

నర్సింహులపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



కాళేశ్వరం జలాలతో బీడు భూములను పొలాలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే నని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని జయపురం గ్రామ బక్కతండాలో గ్రామదేవత ప్రతిష్టాపనతోపాటు ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై పార్టీ యువజన నాయకులు రవిచంద్రతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, రైతుల శ్రేయస్సు కోసమే తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. గ్రామదేవత చుట్టు గ్రానైట్ పరిచిన దాత నెలకుర్తి అశోక్‌రెడ్డితోపాటు గ్రామదేవత ప్రతిష్ట కార్యక్రమానికి సహకరించిన వారికి పేరుపేరునా సర్పంచ్ గుగులోతు మంగ్లి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, అర్ఎస్ఎస్ జిల్లా సభ్యులు సురేష్, మండల యూత్ నాయకులు నురేష్‌నాయక్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, రెడ్డి నాయక్,పటేల్ రామన్న,సత్తిరెడ్డి, అశోక్‌రెడ్డి, బిక్షం, లింగారెడ్డి, శ్రీను, రమేష్, కోట్య నాయక్, ఉప సర్పంచ్ శాంతి, శ్రీను,నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రాజ రాజేశ్వర ఆలయ సన్నిధిలో అన్నదానం

బెల్లంపల్లి, ప్రభాతవార్త

బుగ్గ రాజ రాజేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో అన్నదానం సోమవారం రోజున ప్రత్యేకంగా హనుమాన్ స్వాములకు(అన్నదానం) బిక్షపెట్టడం జరిగింది. అన్నదాత బెల్లంపల్లి వాస్తవ్యుడు గందె శ్రీనివాస్ స్వప్న దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్ అభినవ సంతోష్ కుమార్, సేవకులు లక్ష్మణ్, గణపతి, వంట మాస్టర్ గందె రాజమొగిలి దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ప్రతి సోమవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ డైరెక్టర్ అభినవ సంతోష్ కుమార్ తెలియజేశారు.

## ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

మహబూబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మృతిచెందిన మెడిసిన్ విద్యార్థి ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వం దిష్టిబొమ్మను బిజేపి ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఏలాంటి రక్షణ లేకుండా పోయిందన్నారు. కేసిఆర్ ఈ రోజు ఓ గిరిజన ఆడబిడ్డకు అన్యాయం జరిగితే ఎందుకు స్పందించడం లేదన్నారు. గిరిజన మంత్రిగా ఉన్న సత్యవతి రాథోడ్ ఎవ్వరికి కొమ్ముకాస్తున్నారన్నారు. గిరిజన బిడ్డకు అన్యాయం జరిగితే స్పందించిన గిరిజన మంత్రిగా ఉండటానికి అర్హత లేదన్నారు.వెంటనే సత్యవతి రాథోడు రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానుకోట టౌన్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, శ్యాం శర్మ, పద్మ, గుడెంగ సర్పంచ్ రవిసింగ్, ఎస్టీ మోర్చా కార్యదర్శులు బాలు, నరేష్, బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్, సురేష్, శివ, సాయి, అరవింద్, రమేష్, వేం నితీష్ రెడ్డి, ప్రసన్న కుమార్, సంజయ్, శ్రీకాంత్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల మాయజాలం

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలోని అంగడి బజార్ రామన్ కాలనీ శాంతినగర్ మొదలగు ఏరియాలలో రేషన్ డీలర్లు కొత్త రకం దందాను ప్రారంభించారు ప్రజలకు రేషన్ బియ్యం పోయకుండా కొన్ని రేషన్ దుకాణాలలో ఆన్‌లైన్ ప్రాబ్లమ్ అని, మరికొన్ని దుకాణాలలో బియ్యం రాలేదని చెపుతూ ప్రజలకు కిలో తొమ్మిది రూపాయాల చొప్పున నగదు చెల్లిస్తున్నారని తరువాత వారు ఆ బియ్యాన్ని వారి ఇష్టమైన రేటుకు అమ్ముకుంటున్నారని రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలను డీలర్లే ప్రోత్సహిస్తున్నారని ఈ విధంగా చేయడం వలన సామన్య ప్రజలు ఏ విధంగా బతుకుతారని కాలనీ వాసులు సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై సంబంధిత అదికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుచున్నారు.

# పాఠశాల భవనంపై పట్టింపేది..?

## పాతది పనికిరాదు..కొత్తది ఇవ్వరు!



గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

శిథిలమవుతున్న పాఠశాల భవనాన్ని పట్టించుకోకపోవడం వల్ల ఓ ప్రైవేటు గృహంలో పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన పరిస్థితి మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలోని దొరవారి తిమ్మాపురం గ్రామంలో నెలకొని ఉంది. ఎప్పుడో ఇరవై సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాల భవనం క్రమంగా శిథిలదశకు చేరి ఉపయోగించుకోలేని పరిస్థితిలో ఉండగా దాని గురించి అధికారుల పట్టింపులేని ధోరణి కారణంగా పాఠశాలకు ప్రభుత్వ భవన సౌకర్యం లేకుండాపోయింది. గిరిజన సంక్షేమ శాఖ శాఖ విద్యావిభాగం పరిధిలో ప్రాథమిక పాఠశాలను ఈ గ్రామంలో నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ భవన నిర్మాణ సమయం లో ఊరికి దూరంగా గుట్టపై ఈ భవనం నిర్మించారు. దీనివల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు పంట పొలాల మధ్య నుండి పోవాల్సిన పరిస్థితి ఉండడంతో వర్షాకాలం ఇబ్బందులు ఏర్పడేవి. అలా ఏడాదిలో ఈ భవనాన్ని కొంతకాలం ఉపయోగించి మరి కొంతకాలం ఉపయోగించకుండా ఉండడంతో నిర్వహణలోపానికి గురైంది. ఫలితంగా దర్వాజలు, కిటికీలు పాడైపోయాయి. నిర్మాణం చేసి సంవత్సరాలు గడిచి పోతుండడంతో భవనం శ్లాబుతో సహా క్రమంగా శిథిల దశకు చేరింది. దీంతో ఈ భవనంలో పూర్తిగా పాఠశాలను నిర్వహించడమే మానివేసారు. పిల్లల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని ఓ ప్రైవేటు గృహంలో ప్రస్తుతం కొంత కాలంగా ఈ పాఠశాలను నిర్వహిస్తున్నారు. గిరిజన విద్యాభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పుకుంటున్న పాలకులు ఇలాంటి మారుమూల గ్రామంలో నెలకొని ఉన్న పాఠశాల భవన దుస్థితిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అధికారులు కూడా చొరవ చూపించి గ్రామానికి పాఠశాల భవనం మంజూరు చేయడంతో పాటు విద్యార్థులు వెళ్లేందుకు అనుకూలంగా భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ గ్రామంలో ఒక అంగన్‌వాడీ కేంద్రం కూడా నిర్వహిస్తుండగా పక్కా భవనం నిర్మిస్తే దానికి కూడా ఇది ఉపయోగపడే అవకాశం ఉందని

# నల్లెల్ల కుమారస్వామి సేవలు మరిచిపోలేనివి

గోవిందరావుపేట ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పేద ప్రజల అభ్యున్నతికి నల్లెల్ల కుమారస్వామి చేసిన సేవలు మరిచిపోలేనివి అని మండల మహిళా కాంగ్రెస్ నాయకులు పసర వార్డు సభ్యులు ఏనుగు సునీత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గోవిందరావుపేట మండల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ములుగు జిలాలన అధ్యక్షులు నల్లెల్ల కుమారస్వామి సంతాప సభను కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది. మండల మహిళా కాంగ్రెస్ నాయకులు కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. నల్లెల్ల కుమారస్వామి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ములుగు జిల్లా సాధనలో తన వంతు పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో కీలకంగా మారి, సీతక్క గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన కుమారస్వామి మరణం చాలా బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కణతల నాగేందర్‌రావు, ఎంపీటీసీ




గోపిదాసు ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, మిరియాల కృష్ణ, గోపిదాసు రజిని, ఎండి మాజిత్, ధారావత్ ఉష, ఏనుగు సునీత, దేపాక సుకన్య, జోగు శ్రీదేవి, మిరియాల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేసినపుడే ఫలితాలు

## ఉపాధిహామీ ప్రజావేదికలో డిఆర్‌డిఓ



గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఇజిఎస్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు సమన్వయంతో పని చేస్తే ఉపాధి పనుల నిర్వహణలో లొసుగులు లేకుండా ఉంటాయని, ప్రతి కూలీకి వంద రోజుల పని కల్పించగలుగుతామని డిఆర్‌డిఓ సన్యాసయ్య అన్నారు. గూడూరు మండలంలో గత మూడు సంవత్సరాల పాటు ఉపాధిహామీ పథకం కింద రూ.20.50 కోట్లు వెచ్చించి చేపట్టిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిన సందర్భంగా చేపట్టిన మండల ప్రజావేదిక (ఓపెన్ ఫోరం) రెండవరోజు కూడా కొనసాగింది. మండలంలో మొత్తం 39 గ్రామపంచాయతిలు ఉండగా ప్రజావేదిక ప్రారంభించిన మొదటి రోజు 14 గ్రామపంచాయతీలే పూర్తి చేయగా సోమవారం అర్ధరాత్రి వరకు ప్రజావేదిక కొనసాగించి ఈ ప్రక్రియ పూర్తి చేసారు. దాదాపు అన్ని గ్రామపంచాయతీల్లో హరితహారం, రికార్డుల నిర్వహణపై సోషల్ ఆడిట్ బృందాలు తమ అభ్యంతరాలు తెలిపాయి. ఎంబి రికార్డులు పూర్తిగా లేకుండానే కొన్ని గ్రామపంచాయతీల్లో రూ.లక్షల్లో పేమెంట్లు చేసినట్లు ప్రజావేదిక ముందు ఉంచారు. లెక్కల్లో చూపినట్లుగా తనిఖీ సమయంలో మొక్కలు లేవని, లేని మొక్కలకు నీళ్లు పెట్టినట్లు పేమేంట్లు చేసారని నివేదించారు. ఎంబిల చెక్‌మెజర్లు చేయకుండానే పేమెంట్లు చేసారన్నారు. కొన్ని గ్రామాల్లో కొన్ని పనులకు రికార్డులు కూడా ఇవ్వలేదని, జాబ్‌కార్డుల అప్‌డేషన్ చేయని కారణంగా కొంతమందికి వందరోజులకు పైబడి పనిదినాలకు పేమెంట్ చేసినట్లు తెలిపారు. గ్రామాలలో ఇజిఎస్ సిబ్బంది రోజ్‌గార్ దివస్ నిర్వహిస్తే ఈ పరిస్థితి ఉండదని సోషల్‌ఆడిట్ బృందం తెలపగా ఫీల్డ్ అసిస్టెంట్లు లేని కారణంగా అది జరగలేదని డిఆర్‌డిఓ అన్నారు. జిల్లాలో 2.28 లక్షల మందికి జాబ్‌కార్డులు జారీ చేయడం జరిగిందని, కొంతమంది ఆధార్‌నంబర్లు లింక్ చేసి లేవని డిఆర్‌డిఓ అన్నారు. రెండవరోజు సోషల్ ఆడిట్ ప్రజావేదికలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిటిసి కత్తి స్వామి, ఎంపిడిఓ రోజారాణి, స్థానిక సర్పంచ్ రమేష్‌నాయక్, అంబుడ్స్‌మన్ ఆదాము, విజిలెన్స్ ప్రతినిధి బండి మన్మోహన్‌రెడ్డి, ఎంపిడిఓ గోవిందరావు, ఇంచార్జి ఎపిఓ బన్సీలాల్, ఎస్ఆర్‌పి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## గూడూరులో క్రొవ్వొత్తుల ర్యాలీ



గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

వేధింపుల నేపథ్యంలో మెడికో విద్యార్థి డాక్టర్ ప్రీతి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఎస్టీవిఎస్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి గూడూరులో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రీతి మృతికి కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలని, ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలని, ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని నినదిస్తూ పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎస్ఐ సతీష్‌గౌడ్, ఎస్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్‌లు ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి ఆరె వీరన్న, టిబిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భూక్య సురేష్‌నాయక్, నంగారభేరి మండల అధ్యక్షుడు చందునాయక్, లైవ్ అధ్యక్షుడు గోపినాథ్, సోము, దేవేందర్, బోడ ఎల్లయ్య, హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## తునికాకు కట్టకు రూ.5 చెల్లించాలి




బయ్యారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

తునికాకు సేకరణ కూలీలకు 50 ఆకుల కట్టకు రూ.5 చొప్పున చెల్లించాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం డిమాడ్ చేసారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం బయ్యారం తహసిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి గ్రీవెన్స్ సెల్‌లో వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గిరిజనేతరులకు వేసవి పంటలా ఉండే తునికాకు సేకరణ ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉంటుందని, ఆకు సేకరణ సందర్భంగా కూలీలకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అటవీ అధికారుల ఆంక్షల వల్ల తునికాకు ప్రూనింగ్ విస్తృతంగా చేయలేకపోతున్నారని, ఫలితంగా ఆకు సరిగా రావడం లేదని అన్నారు. ఆకుసేకరణ సమయంలో ప్రమాదవశాత్తు కార్మికులకు ఏమైనా జరిగితే వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, తునికాకు సేకరణపై జిఎస్టీ విధించడం సరైందికాదన్నారు. వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్, మండల నాయకులు ఉమ్మగాని సత్యం, జక్కుల యాకయ్య, బత్తుల కృష్ణ, ఎస్కె జానీ, గండు గుట్టయ్య, జల్లి వెంకన్న, ప్రభాకర్‌రెడ్డి, వంగ రేష్, కిన్నెర అర్జున్ పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో సత్తాచాటిన కస్తూరిబా బాలికలు

గార్ల, ఫిబ్రవరి27 ప్రభాతవార్త:

10వ, జాతీయస్థాయి టైక్వాండో కరాటే పోటీలలో మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధి బాలికలు సత్తాచాటి బంగారు, సిల్వర్ పథకాలను సాధించారని పాఠశాల ప్రత్యేక అధికారిణి ఉషారాణి తెలిపారు. ఈనెల26న ఖమ్మంలో నిర్వహించిన 10వ జాతీయ కరాటే పోటీలలో పాఠశాల నుండి సంధ్య, సింధు, హరిక, శ్రావ్య, స్పందన, 8వ, తరగతి, 9వ తరగతి నుండి 23మంది తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొన్నారని పెర్కొన్నారు. ఈపోటీల్లో చక్కని ప్రతిభ కనబరిచి 10మంది బాలికలు బంగారు పథకాలు సాధించగా, 13మంది బాలికలు సిల్వర్ పథకాలు సాధించారని తెలిపారు. ఈసందర్బంగా ఆమేతా పాటు ఉపాద్యాయులు విద్యార్ధినీలను అభినందించారు.

# ప్రజావాణి ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ప్రజావాణి ఆర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు చేసుకున్న ఆర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, వారి పరిధిలో లేకుంటే ఆర్జీదారులకు సమస్యల పరిష్కారం కోసం సలహాలు, సూచనలు ఇవ్వాల్సిందిగా సంబంధిత జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజావాణిలో అధికశాతం 57ఆర్జీలు రెవెన్యూశాఖకు సంబంధించినవి భూసమస్యల పరిష్కారం కోసం చేసుకున్నట్లు తెలిపారు. ఇతర అన్ని విభాగాలు కలిపి మొత్తం 67ఆర్జీలు వచ్చాయని వాటిని సాధ్యమైనంత తొందరగా పరిశీలించి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గతంలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను శాఖల వారీగా ఎన్నిపరిష్కరించారు, ఎన్నిపెండింగ్‌లో ఉన్నవాటిపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సదరం క్యాంపు ద్వారా నిర్వహించిన అర్హులైన వికలాంగులకు సర్టిఫికెట్లను అందచేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ వేణుమాధవ్, డీపీవో వసంత, సీపీఓ ఇస్మాయిల్, డీఏవో వినోద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రజిత, డీఎస్‌వో రోజారాణి, డీఎం సంధ్యారాణి, జిల్లా అధికారులు అన్నిశాఖల విభాగాల సిబ్బంది, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, ఏతేషామ్ అలీ పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే... రైతులకు పంట నష్టం చెల్లించే భాధ్యత మేం తీసుకుంటాం

## నడికూడ నుండి యాత్ర ప్రారంబించిన టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి

### పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణ



**నడికూడ,ప్రభాతవార్త:**
కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు పంట నష్టం భాద్యత మేం తీసుకుంటామని టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు భరోసా కల్పించారు.రేవంత్‌రెడ్డి హత్ సే హత్ జోడో యాత్ర నడకూడ మండలం నుండి ప్రారంభం కావడం జరిగింది. మండలంలోని కంఠాత్మకూర్, ధర్మారం, నడికూడలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తర్వాత పులిగిల్లలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని అక్కడి నుండి పాదయాత్ర ప్రారంబించి రాయపర్తి,గ్రామం నుండి పరకాలలో ఏర్పాటు చేసిన భారీ భహిరంగ సభకు భయల్దేరారు.రేవంత్ రెడ్డితో పాటు మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య,రాష్ట్ర నాయకులు నరెందర్ రెడ్డి,జిల్లా అద్యక్షులు నాయిని రాజెందర్, పరకాల ఇంచార్జ్ ఇనుగాల వె ంకట్రామిరెడ్డి,రాష్ట్ర,జిల్లా నాయకులు మరియు వివిద గ్రామాల నుండి భారీ సంఖ్యలో కాంగ్రేస్ కార్యకర్తలు పాల్గొన్నారు. యాత్రలో భాగంగా రైతులతో,వ్యవసాయ కూలీలతో ముచ్చిటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా నడికూడ మండలంలో గత సంవత్సరం వడగండ్ల వర ్షంతో నష్టపోయిన రైతులు రేవంత్ రెడ్డిని కలవడానికి వచ్చి తమ గోడు వెల్లబోసుకున్నారు.రెండు రోజుల్లో నష్టపరిహారం ఇస్తామని ఇవ్వలేదని వారి ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలో వచ్చేది కాంగ్రేస్ ప్రభుత్వమేనని కాంగ్రేస్ అధికారంలోకి రాగానే రైతులకు పంట నష్టం చెల్లించే భాధ్యత మీము తసుకుంటామని భరోసా కల్పించారు.నడికూడ మండలం నుండి యాత్రో పాల్గొన్నవారు మండల అద్యక్షుడు బుర్ర దేవెందర్‌గౌడ్, కార్యదర్శి మలహాల్ రావు,యాత్ర నడికూడ మండల కమిటి చైర్మన్ కొమురారెడ్డి,సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి,మండల నాయకులు,వివిద గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కరాటేతో ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకోవచ్చు

**దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**
కరాటేతో ఆత్మ స్థయిర్యాన్ని పెంపొందించుకోవచ్చని పాఠశాల ప్రిన్సిపాల్ పోతరాజు అనిత రవి అన్నారు. మండల కేంద్రం స్పార్క్ టెక్నో పాఠశాల విద్యార్థులు వరంగల్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో హిరో సుమన్ ఆధ్వర్యంలో నేషనల్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో వివిధ సాయిల్లో గోల్డ్ మెడల్ విద్యార్థులు సాధించారు.

సోమవారం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు.

ఆటలతో శారీరక దారుడ్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. పోతరాజు, రిషిక సహస్ర, రాకేష్, అకృత్‌రోజ్ 11 మంది విద్యార్థులు గోల్డ్‌మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కుమారస్వామి, బిక్షపతి పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ పనులు... పట్టించుకోని అధికారులు..





**నడికూడ,ప్రభాతవార్త:**
నడకూడ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో భాగంగా చేస్తున్న విద్యుత్ ఫోల్స్ షిఫ్టింగ్ పనులు ప్రమాదకరంగా ఉంటున్నాయి.సంబందిత కాంట్రాక్టర్‌కు పని అయిందే లెక్క అన్నట్టుగా పనులు ముగించుకుంటున్నా సంబందిత విద్యుత్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.మండల కేంద్రంలో చేస్తున్న ఈ పనులు అధికారుల పర్యవేక్షణ లేపోవడంతో ఆ పనులు ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. డీటిఆర్‌లకు సరఫరా ఇచ్చే 11 కేవి వైర్లు, సింగిల్ ఫేస్ వైర్లు ఇండ్లపై నుండి, ఇండ్లకు ఆనుకొని చేతికందే విదంగా ప్రమాదకరంగా ఉన్నాయి.. గ్రామంలో చేస్తున్న పనులు ప్రజల సంరక్షణ కంటే కాంట్రాక్టు పనులే ముఖ్యం అన్నట్టుగా గ్రామంలో పనులు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబందిత అధికారులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండాలని సంబందిత ఉన్నతాధికారులు కాంట్రాక్టర్‌కు సూచించినప్పటికీ చేసిన పనులు మాత్రం ప్రమాదకరంగానే ఉంటున్నాయి.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో రోడ్డు విస్తరణ జరుగుతున్నందున అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సంబందిత కాంట్రాక్టర్ కూడా ప్రమాదకరంగా ఉన్నా అవేవి పట్టించుకోకుండా పని ముగించుకున్నదే లెక్క అన్న విదంగా పని చేస్తూ అడిగితే గ్రామ సర్పంచ్ చెప్పిన విదంగా పని చేయడం జరుగుతుందని చేతులు దులుపు కుంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. సంబందిత విద్యుత్ ఉన్నతాధికారులు పట్టించుకొని వారి పర్యవేక్షణలో ప్రమాదకరంగా లేకుండా పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# జాతీయస్థాయిలో కరాటేలో పథకాలు సాధించిన విద్యార్థులు




**పాలకుర్తి, ఫిబ్రవరి 27ప్రభాతవార్త :**
ఇటీవల వరంగల్‌లోని ఇండోర్ స్టేడియంలో సుమన్ షోటాఖాన్ కరాటే ఆధ్వర్యంలో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలలో మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు పథకాలు సాధించారని కరాటే మాస్టర్ బాలుకుమార్ చెప్పారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో గత నెలరోజులుగా రాణి రుద్రమదేవి సెల్ఫ్‌డిఫెన్స్ ద్వారా శిక్షణ తీసుకున్నారని ఆయన చెప్పారు. రెడ్‌స్టార్ కుంగ్‌ఫూ కరాటే ఆధ్వర్యంలో 35మంది విద్యార్థులు ఈ కరాటే పోటీలలో పాల్గొన్నారని చెప్పారు. ఈ పోటీలలో బి.అశ్విని బ్లాక్ బెల్ట్ సాధించగా 15మంది బంగారు పథకాలు సాధించారని చెప్పారు. అంతేగాకుండా 14మంది సిల్వర్ పథకాలు, ఆరుగురు కాంస్యపథకాలు సాధించారన్నారు. ఈ పథకాలు సాధించిన వారికి కరాటే మాస్టర్ సుమన్ చేతుల మీదుగా పథకాలు అందుకున్నారని తెలిపారు. పథకాలు సాధించిన విద్యార్థులను కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి నవీన, పీఈటీ సుస్మిత, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు అభినందించారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



**భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు.

# తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం

## జిల్లా వైద్యాధికారి హరిష్‌రాజ్

**మహబూబాబాద్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:**
తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమృతం లాంటివని జిల్లా వైద్యాధికారి హరిష్‌రాజ్ అన్నారు. సోమవారం వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ డయాగ్నస్టిక్ వ్యాది నిర్ధారణ పరీక్షలు 57రకాలు చెయబడుతున్నావని, క్షయ,టీబి వంటి వ్యాదులను తరిమికొట్టాలన్నారు. గర్భస్థ పిండ ప్రక్రియ, లింగ ఎంపిక నిషేద చట్టం 1994 ఆక్ట్‌కు సంబందించి పోస్టర్‌లను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ముఖ్యంగా హైపర్‌టెన్షన్, ప్రోటోకాల్స్, టైప్ టు డయాబెటిస్ మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్‌కు సంబందించిన పోస్టర్లు అన్ని కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా ఇన్‌చార్జ్ కెవి రాజు, డిస్టిక్ పారామెడికల్ అధికారి రవీందర్‌రావు, రుక్ముద్దిన్, కృష్ణఅర్జున్‌రావు, గీత,మహేందర్‌రెడ్డి,మనోహర్, అరుణ్, అశోక్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



# అట్టహాసంగా ప్రారంభమైన మహిళాక్రీడోత్సవాలు

## క్రీడా ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల్లో ఉత్తేజాన్ని నింపేందుకు నర్సంపేటలో అట్టహాసంగా క్రీడోత్సవాలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆట మైదానం ఆవరణంలో మంగళవారం ప్రారంభించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పలు క్రీడలను ఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, పలువురు కౌన్సిలర్లు, మండల ఎంపిపిలు, జడ్పిటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో.....

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి దంపతులు మహిళా క్రీడోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా క్రీడా ప్రాంగణంలోని క్రీడలను నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది తిలకించడంతో పాటు మహిళలు అన్ని రంగాలలో రాణించాలని క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. వీరి వెంట పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గంద్యె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఊట్కూరి భాగ్యలక్ష్మి, వెలుగు ఏపిఎం సునిత, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావుతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వీవో సంఘాల అధ్యక్షులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపురంలో....

మండలంలోని బుదరావుపేట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడోల్సవాలను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని క్రీడల్లో ఉత్సహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, వైస్ ఎంపిపి రామసహాయం ఉమ- ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో....

మండలంలో మహిళా క్రీడోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. మార్చి 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగానే జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ వైస్ ఎంపిపి కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, మాజీ జడ్పిటిసి రాంరెడ్డి, ఏపిఎం ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

మండల కేంద్రంలో మార్చి 8వ తేది ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ఎమెమ్లప్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో



నిర్వహిస్తున్న మహిళా క్రీడల ప్రారంభోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ రోజు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నెక్కొండ మార్కెట్ కార్యాలయం ఆవరణంలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, చేతుల మీదుగా అల్ల నేడు పండ్ల మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి, పిఎసిఎస్ చైర్మన్లు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### దుగ్గొండిలో....

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం స్పోర్ట్స్ యూత్ అసోసియేషన్ ఆవరణంలో సోమవారం ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు. మహిళలు తలుచుకుంటూ ఏ పనినైనా అవలీలగా సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోకల మంజుల నర్సింహారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ యాదగిరి సుధాకర్, ఏపిఎం గుజ్జుల రాజ్‌కుమార్, పిండికుమారస్వామి, మోర్తాల రాజు, మేర్గు రాంబాబు, బొమ్మగాని వెంకటేశ్వర్లు, కూస రమేష్, పీఈటీలు స్వప్న, దేవేందర్ పాల్గొన్నారు.

# సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఉన్నత కోర్సుల్లో సీట్లు సాధించిన పలువురు ప్రతిభ కలిగిన విద్యార్థులను స్థానిక సిద్దార్థ గురుకుల హైస్కల్‌లో సోమవారం సన్మానించారు. పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన బానోతు అరుణన ఎంబిబిఎస్ సీటు సాధించారు. అలాగే భానుప్రేమ్‌కుమార్, జాటోతు శ్రీరామ్,



బాదావత్ శ్రీకాంత్‌లు ఐఐటి వారణాసి హైదరాబాద్‌లో సీటు సాధించారు. ఈ మేరకు విద్యా సంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి, విద్యార్థులను శాలువాతో ఘనంగ సన్మానించి తనవంతు సహాయంగా ఒకొక్కరికి రూపాయలు 20వేలు అందించారు. అనంతరం గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో సైతం తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ఉన్నారన్నారు. ఇలాంటి విద్యార్థులకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి, వల్ల వేణు ఉన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్, డాక్టర్ భాస్కర్ రావు అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో హైస్కూల్‌లో సోమవారం వరంగల్ ఆయుర్వేద ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 300 మందికి అన్ని రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. బీపీ షుగర్ పరీక్షలు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాభోయే వేసవి కాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ వేసవిలో బయటికి వెళ్లే ముందు తలపాగ చుట్టుకొని బయటికి వెళ్లాలన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెంచాల స్వామి, డాక్టర్ రాజేష్, శ్రావణ్ శివ, దీక్షిత, వార్డు మెంబర్స్ దాసి నవీన్, తెప్ప శంకర్, ఉపాధ్యాయులు మంజు సుప్రియ కల్పన, ప్రకాష్, ఎస్‌కే హైమద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



నల్లబెల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

అనారోగ్య సమస్యను భరించలేక ఓ వ్యక్తి బ్లేడుతో తన మెడను కోసుకోగా కుటుంబ సభ్యులు ఆ వ్యక్తిని తరళించి ఆదివారం ఎంజిఎంలో చికిత్స చేయిస్తుండగా సోమవారం మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన వేముల రాజయ్య(65) గత కొంత కాలంగా అనారోగ్య పరిస్థితిలో భాగంగా వెన్ను నొప్పి తీవ్రంగా రావడంతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో తన మెడను బ్లేడుతో కోసుకున్నాడు. ఈ నేపథ్యంలో తీవ్ర రక్తస్రావంతో కనిపించడంతో గమణించిన కుటుంబ సభ్యులు ఎంజిఎం ఆసుపత్రికి ఆదివారం తరళించారు. సోమవారం ఉదయం అప్పటికే పరిస్థితి తీవ్రమై మృతిచెందగా మృతుడి కుమారుడు బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎస్ సురేష్‌నాయక్ పేర్కొన్నారు.

## ప్రేమ పేరుతో మోసపోయిన హెల్త్ వర్కర్ విద్యార్థిని ఆత్మహత్య

### కారకున్ని వెంటనే శిక్షించాలని డిమాండ్

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఫిభ్రవరి 27:



మండల కేంద్రంలోని గోపాల్‌పూర్ గ్రామంలో ప్రేమ పేరుతో మోసపోయి ఆత్మహత్య చేసుకుని ఓ అమ్మాయి ప్రాణాలు కోల్పోయింది. కుటుంబ సభ్యులు మృతురాలి సోదరి రమాదేవి తెలిపిన వివిరాల ప్రకారం అమ్మాయి హుజురాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పత్రిలో ఎంపిహెచ్‌డబ్యూ మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్‌గా వృత్తివిధ్య కోర్సులు రెండవ సంవత్సరం చదువుతున్న క్రమంలో భూపాల్ పల్లి పట్టణానికి చెందిన రాంప్రశాంత్(26) ఇద్దరూ ఒకే కోర్సులో ఉండడంతో ఒకరికొకరూ పరిచయం ఏర్పరుచు కున్నారు. వారి పరిచయం కాస్త ప్రేమగా మారి ఒకరిని విడిచి మరొకరు ఉండలేని పరిస్థితికి వచ్చారని వారిని వారి స్నేహితుల ద్వారా తెలిసిన తర్వాత వారిని మందలించడం జరిగిందని అన్నారు. అప్పటికే అమ్మాయిని శారీరకంగా వాడుకున్నాడని మానసికంగా ఇబ్బందులకు గురి చేశాడని వివరించింది. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మాయిని వివాహం చేసుకొమ్మని పలుమార్లు రాంశ్రాంత్‌ను కోరడం జరిగిందని అప్పటికి ఆయన వొప్పుకోక ఎం చేసుకుంటారో చేసుకోమ్మని తెగేసి చెప్పాడని తెలిపారు. మనస్తాపనకు గురి అయిన అమ్మాయి సోమవారం తెల్లవారు జామున ఉరి వేసుకుని అత్మహత్య చేసుకుందని తెలిపారు. విషయం చూసి స్ధానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామని తన చెల్లిని మోసం చేసిన రాంశ్రాంత్‌ను కఠినంగా శిక్షించాని కోరింది.

### రాంశ్రాంత్‌ను కఠినంగా శిక్షించాలి:

ప్రేమ పేరుతో అభం శభం తెలియని ఓ అమ్మాయిని మోసం చేసి ఆత్యహత్య చేసుకోడానకి కారకుడు అయిన రాంప్రశాంత్‌ను వెంటనే శిక్షించాలని మండల కేంద్రంలోని దళిత పంఘాలు డిమాండ్ చేశాయి. బాదితురాలి కుటుంబానికి పది లక్షల ఆర్ధిక ఎక్స్‌గ్రేసియా సహాయం అందేల చూడాలని నిందుతున్ని కఠనంగా శిక్షించాలని అన్నారు. గ్రేటర్ వరంగల్ కమీషనరేట్ పరిదిలో నిన్న ప్రీతి నేడు మరో అమ్మాయి ఇలా ప్రేమ పేరుతో మోసాలకు భలి అయ్యారని విధ్యార్థినిలు క్షనికావేశాలకు గురి కావద్దని ఎదైనా విషయం ఉంటే పెద్దలకు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ఇంటర్ విద్యార్థిని అదృష్యమైన సంఘటన మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామంలో నెలకొంది. తండాకు చెందిన నాగేశ్వరి నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతుందన్నారు. ఇదే క్రమంలో ఈ నెల 25న కళాశాలకు వెళ్లిన కూతురు తిరిగి ఇంటికి రాలేదన్నారు. పలు చోట్ల వెతికినా ఎక్కడ ఆచూకి లభించలేదన్నారు. కాగా విద్యార్థిని తండ్రి లావుడ్య ఈరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

పెళ్లి గొడవలో నలుగురిపై కేసు నమోదు...

పెళ్లి గొడవలో నలుగురిపై కేసునమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పేర్కొన్నారు. మండలంలోని బోజర్వు గ్రామంలో ఓ పెళ్లి ఊరేగింపులో అఖిల్, చందు, శివ, ఈశ్వర్ అనే నలుగురు యువకులు అకారణంగా నానా రభస చేసి గొడవకు దిగారన్నారు. ఈ క్రమంలో పెళ్లి కూతురు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సదరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.